RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:3 TUESDAY ,MAY 5,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :3 మంగళవారం, మే 5, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అకాల వర్షాల నేపథ్యంలో తెలంగాణ సర్కార్ హై అలర్ట్..

తెలంగాణ పత్రిక ప్రతినిధి



అకాల వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ మేరకు పౌరసర ఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నతాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 14.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి - మిగతా2లో



## కేరళలో కాంగ్రెస్ గెలుపు..

- తన ప్రచారం సందర్భంగా ప్రజలు ఎంతో అభిమానం చూపించారన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణ, కేరళలు ప్రగతిశీల విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి కలిగిన రాష్ట్రాలని వ్యాఖ్య
- కాంగ్రెస్‌ను గెలిపించుకోవడం ద్వారా అద్భుతమైన భవిష్యత్తుకు నాంది పలికారన్న సీఎం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ నేతృత్వం లోని యూడీఎఫ్ కూటమికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. తాను కేరళలో ప్రచారం చేసిన ఫొటోలను కూడా పంచుకున్నారు. కేరళలో యూడీఎఫ్ కూటమి అసాధారణ, స్ఫూర్తిదాయకమైన విజయం సాధించిందని - మిగతా2లో

## తెలంగాణలోనూ ఇక బిజెపి ఖాయం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు

తెలంగాణ పత్రిక ప్రతినిధి



తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు ఇండియా కూటమికి బుద్ధి చెప్పారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు అన్నారు. ఈ ఫలితాలను చూస్తే తెలంగాణలోనూ భాజపా అధికారంలోకి వస్తుందనేది స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. గత 33 ఏళ్లు కమ్యూనిస్టులు, 15 ఏళ్లు తృణమూల్ పాలించిన బెంగాల్ కోటలో భాజపా విజయం సాధించడం పై హర్షం వ్యక్తం చేశారు. - మిగతా2లో

## ఓఆర్ఆర్ పై వాహనాలు నిలపడం నేరం

తెలంగాణ పత్రిక ప్రతినిధి



హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పై ప్రయాణించే వాహన దారుల భద్రత ను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ కీలక సూచన చేశారు. ఇటీవల కాలంలో ఆగి ఉన్న వాహనాలను వెనుక నుంచి వేగంగా వచ్చే వాహనాలు ఢీకొట్టడం వల్ల జరుగుతున్న ప్రమాదాలను - మిగతా2లో

## అసోంలో బిజెపి హ్యాట్రిక్ విజయం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

అస్సాం అసెంబ్లీఎన్నికల్లో బిజెపి హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. 126 స్థానాలు ఉన్న అసోంలో బిజెపి వందకు పైగా సీట్లను గెల్చుకుని తిరుగులేదని నిరూపించింది. ఇక్కడ కాంగ్రెస్ నేత గోగోయ్ అపజయం పాలయ్యారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ - మిగతా2లో

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

తెలంగాణ పత్రిక ప్రతినిధి



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుని చచ్చే వరకు వేధిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. శనగ పంట వచ్చి.. నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు సరిగా ఇవ్వలేదన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వంలోని నేతలు పచ్చి - మిగతా2లో

## దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

తెలంగాణ పత్రిక ప్రతినిధి



దేశమంతా ఇక డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నో అరాచకాలు జరిగాయని బంగ్లా చొరబాటు దారులకు దారులు మూసుకుపోయాయని సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశం అంతా బీజేపీని కోరుకుంటోందని ఉద్ఘాటించారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. - మిగతా2లో

## తమిళనాట మరోమారు సినీ ప్రభంజనం


తెలంగాణ పత్రిక ప్రతినిధి



తమిళనాట మామూలు నటుడిగా కనిపించిన వ్యక్తి.. నేడు కోట్ల మంది గొంతుకగా మారి రాజకీయ రంగంలో పెను సంచలనం సృష్టించాడు. అభిమానుల గుండెల్లో 'దళపతి'గా ముద్ర వేసుకున్న జోసెఫ్ విజయ్.. ఇప్పుడు 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) - మిగతా2లో


## వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐ సస్పెండ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి




వికారాబాద్ జిల్లా మహిళా పోలీస్ స్టేషన్‌లో కలకలం రేపిన లంచం ఉదంతం పై పోలీస్ ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. మహిళలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ స్టేషన్, సెటిల్‌మెంట్లు, వసూళ్లకు అడ్డాగా మారిందనే ఆరోపణలు నిజమని ఏసీబీ దాడులు నిరూపించాయి. - మిగతా2లో

## కేంద్ర ప్రభుత్వం పైనే భారం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకోవటంతో.. ఇప్పుడు అందరి దృ ష్టి రెండో దశ ప్రాజెక్టుపై పడింది. ఎల్అండ్‌టీ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్‌లో 100 శాతం వాటాలను విక్రయించినట్లు - మిగతా2లో

## అకాల వర్షాల నేపథ్యంలో తెలంగాణ సర్కార్ హై అలర్ట్

-మొదటిపేజీ తరువాయి

అకాల వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు,ఈదురుగాలుల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ మేరకు పౌరసర ఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నతాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 14.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రూ.2001.96 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. రానున్న 3 నుంచి 4 రోజుల పాటు అకాల వర్షాలు పడే అవకాశం ఉంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఈదురుగాలులు, వర్షాల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున నల్గొండ, నిజామాబాద్ జిల్లాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి. వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలి.

## దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కలలు కంటున్నారని అన్నారు. సీఎం ఎక్కడికి వెళ్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఓటమేనని ఎద్దేవా చేశారు. కేరళంలో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉండటంతోనే.. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు కొంత అనుకూలంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ రావాలని ప్రజలు కోరుకున్నారని అన్నారు. బీజేపీకి అసలు ప్రచారకర్త రాహుల్ గాంధీనేనని బండి సంజయ్ సెటైర్లు గుప్పించారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన రాజకీయాలు చేసేందుకు ప్రయత్నించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తమిళనాడు సీఎం స్టాలిన్‌కు ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టులాంటివని బండి సంజయ్ అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లోనూ మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్లు రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ దుకాణంలో జరిగిన కాల్పుల ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పాల్సింది పోయి.. ఈ ఘటనను రాజకీయ కోణంలో చూస్తున్నారని విమర్శించారు.

## తెలంగాణలోనూ ఇక బిజెపి ఖాయం

-మొదటిపేజీ తరువాయి

అస్సాంలో మూడోసారి భాజపా కూటమి అధికారంలోకి వస్తోందన్నారు. కుటుంబ రహిత, అవినీతి రహిత పాలన అందించాం కాబట్టే.. అస్సాంలో మళ్లీ తమ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. ఉత్తరాది, దక్షిణాది వైషమ్యాలు సృష్టించిన ఇండియా కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. తమిళనాడులో అధికార డీఎంకే పార్టీ తుడిచి పెట్టుకుపోతుందన్నారు. కూకట్‌పల్లి నుంచి మైనార్టీలు భాజపాలో చేరారని.. ముస్లిం మహిళలు మోదీని పెద్దన్నగా భావిస్తున్నారన్నారు. మే 10న పరేడ్ మైదానంలో జరిగే బహిరంగ సభకు పెద్దఎత్తున జనం తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ఓఆర్ఆర్ పై వాహనాలు నిలపడం నేరం

-మొదటిపేజీ తరువాయి

వాహనాల బ్రేక్ డౌన్, మెడికల్ ఎమర్జెన్సీ వంటి బలమైన కారణాలు ఉంటే తప్ప, సెల్ఫీలు దిగడానికి లేదా విశ్రాంతి తీసుకోవడానికి వాహనాలను రోడ్డు పక్కన నిలపడం చట్టరీత్యా నేరమని.. అత్యంత ప్రమాదకరమని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఒకవేళ మీ వాహనం ఆగిపోతే, తక్షణమే 14449 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. వీరు మీకు తగిన సహాయం అందించడమే కాకుండా, ఇతర వాహనదారులను అప్రమత్తం చేసే ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో వాహనాన్ని నిలపాల్సి వస్తే, వేగంగా వచ్చే ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ఎడమ వైపు ఉన్న లైన్‌లో మాత్రమే నిలపాలని సీపీ సజ్జనార్ సూచించారు. వాహనం ఆపినప్పుడు, వెనుక నుంచి వచ్చే వారికి కనీసం 50 నుంచి 100 మీటర్ల దూరం నుంచే తెలిసేలా 'రిఫ్లెక్టివ్ ట్రయాంగిల్స్' లేదా ఇతర హెచ్చరిక గుర్తులను ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనం ఆపి ఉన్నంత సేపు హజార్డ్ లైట్లను (నాలుగు ఇండికేటర్లు) ఆన్ చేసి ఉంచడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని అన్నారు. క్షఖీఖీపై వాహనాల వేగ పరిమితి గంటకు 120 కిలోమీటర్ల వరకు పెంచిన నేపథ్యంలో, ఒక్క చిన్న పొరపాటు కూడా భారీ ప్రాణ నష్టానికి దారితీసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నిబంధనలను పాటించి మీ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడాలని సీపీ సజ్జనార్ సూచించారు.

## అసోంలో బిజెపి హ్యాట్రిక్ విజయం

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. హిమంత సైతం తన సొంత నియోజకవర్గమైన జలుక్‌బరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 89,000 పైచిలుకు ఓట్లతో ఘన విజయం సాధించారు. కాంగ్రెస్‌కు చెందిన బిదిష నియోగ్‌కు 31,951 ఓట్లు పోలయ్యాయి. హిమంత బిశ్వ శర్మ 2015లో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరారు. 2021 నుంచి అస్సాంలో బీజేపీకి కీలకనేతగా నిలిచారు. బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను వ్యతిరేకించడం, ఆదివాసీ భూములను చొరబాటుదారుల నుంచి విముక్తి కలిగించడంతో ముఖ్యమంత్రిగా అన్ని ప్రధాన వర్గాలుగా చేరువయ్యారు. ముఖ్యంగా చికెన్‌నెక్ కారిడార్‌పై బంగ్లా ప్రకటనలు తిప్పికొట్టడం, బెలూచిస్థాన్ స్వాతంత్ర పోరాటానికి మద్దతుగా నిలవడం, అసాంలో వరద నివారణ చర్యలు తీసుకోవడం వంటి చర్యల ద్వారా ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బంగ్లా చొరబాట్లకు పూర్తి అడ్డుకట్ట వేస్తామని, ఎన్ఆర్‌సీని కచ్చితంగా అమలవుతుందని ఆయన చేసిన ప్రచారం ఓటర్లను ఆకట్టుకుంది. ప్రధానమంత్రి మోదీ సైతం హిమంత్ బిశ్వ శర్మ ప్రచారానికి దన్నుగా నిలవడంతో అస్సాంలో బీజేపీ తిరుగులేని విజయాన్ని మరోసారి సొంతం చేసుకుంది.

# కేరళలో కాంగ్రెస్ గెలుపు.. తాను చేసిన ప్రచారాన్ని గుర్తు చేసుకుంటూ రేవంత్ రెడ్డి ట్వీట్

-మొదటిపేజీ తరువాయి

కేరళలో యూడీఎఫ్ కూటమి అసాధారణ, స్ఫూర్తిదాయకమైన విజయం సాధించిందని పేర్కొన్నారు. ఇందుకు కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. చారిత్రాత్మక విజయానికి ప్రధాన కారకులు అంటూ రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, వేణుగోపాల్, దీపాదాస్ మున్షీలకు కూడా అభినందనలు తెలిపారు. తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పుడు ఎంతోమంది యూడీఎఫ్ మద్దతుదారులు, కేరళ ప్రజలు తనపై ఎంతో అభిమానం చూపించారని గుర్తు చేసుకుని రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాలలో ప్రగతిశీల విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి అధికంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ రెండు రాష్ట్రాలు కూడా అభివృద్ధిని విశ్వసిస్తాయని పేర్కొన్నారు. ఈ రెండు రాష్ట్రాలు కూడా దశాబ్ద కాలం పాటు అన్యాయాన్ని ఎదుర్కొని, కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం ద్వారా అద్భుతమైన భవిష్యత్తుకు నాంది పలికాయని అన్నారు. కేరళలో కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయం సాధించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రగతిశీల పాలన, ప్రజాస్వామ్య విలువలపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఈ తీర్పు ప్రతిబింబిస్తుందని వ్యాఖ్యానించారు. యూడీఎఫ్‌ను కేరళ ప్రజలు ఆదరించడం ఆనందంగా ఉందని తెలంగాణ రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ అన్నారు. ప్రజలు చాలా స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

ధాన్యం దళారుల పాలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కేటీఆర్ కుండ బద్దలు కొట్టారు. సీఎం కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు వేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేయవద్దని ఈ ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరోపించారు. అందుకే ఈ ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని వివరించారు. సీఎం, మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా..? అని ఈ సందర్భంగా రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎంకి భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడదెబ్బ, పిడుగులు, గుండెపోటు తదితర కారణాలతో రైతులు చనిపోతుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖతో రైతులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు. రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అవసరం అయితే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఆ క్రమంలో ఈ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇకపోతే సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా గోస పుచ్చుకుంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతులకు కేటీఆర్ భరోసా ఇచ్చారు. రైతులకు సమయానికి రైతుబంధు వేసిన చరిత్ర కేసీఆర్‌ది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా అన్నదాతలను వేధిస్తోందని అన్నారు. ఆంక్షలు లేకుండా పంటలు కొన్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరి, జొన్నలు, శనగ పంటలకు మద్దతు ధర ఇవ్వడం లేదని తెలిపారు. రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ కదం తొక్కుతుందని పేర్కొన్నారు. రాబోయే వారం రోజుల పాటు కొనుగోలు కేంద్రాలను పరిశీలిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా కొనుగోలు కేంద్రాల వద్ద నిరసన తెలియ జేయాలన్నారు. తహశీల్దార్, ఆర్డీవోలకు వినతిపత్రాలు ఇవ్వాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీద్దామని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పైనే భారం!

-మొదటిపేజీ తరువాయి

దీంతో ప్రతిపాదిత రెండో దశ ప్రాజెక్టుకు అడ్డంకులు తొలగిపోయాయి. ఇప్పుడు రెండో దశ డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్)ను కేంద్రం ఎంత త్వరగా ఆమోదిస్తే అంత త్వరగా పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తోంది. మొదటి దశకు అనుసంధానంగా రెండో దశలో మొత్తం 8 కారిడార్లతో కొత్తగా 162.5 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిని పార్ట్–ఏ, పార్ట్–బీగా విభజించారు. ఇందులో కారిడార్–4 కింద నాగోల్–శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు 36.8 కిలోమీటర్లు, కారిడార్–9 కింద శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి భారత్ ఫ్యూచర్‌సిటీ వరకు 39.6 కిలోమీటర్ల కారిడార్లు అతిపెద్దవి. నాగోల్ నుంచి ఫ్యూచర్‌సిటీకి ఒకే రైలులో నేరుగా 76.4 కిలోమీటర్లు ప్రయాణించేలా దీనిని డిజైన్ చేశారు. మెట్రో మొదటి దశ ఎల్అండ్‌టీ చేతిలో ఉండటం, రెండో దశను రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని నిర్ణయించటంతో రెండింటి మధ్య సమన్వయం, నిర్వహణలో తేడా ఉంటుందనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రెండో దశ డీపీఆర్‌లకు ఇప్పటివరకు ఆమోదం తెలపలేదు. తాజాగా మొదటి దశను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకోవటంతో అందరి దృష్టి కేంద్రం వైపు మళ్లింది. డీపీఆర్‌లకు అనుమతి ఇవ్వడంతోపాటు తన వాటా నిధుల విడుదల, బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలకు సావరిన్ గ్యారంటీ ఇచ్చి కేంద్రం సహకారం అందించాల్సి ఉంది. రెండో దశలో పార్ట్–ఏలోని 5 కారిడార్ల (76.4 కిలోమీటరు) నిర్మాణానికి రూ.24,269 కోట్లు, పార్ట్–బీలోని 3 కారిడార్ల (86.1 కిలోమీటర్లు)కు రూ.19,579 కోట్లు కలిపి మొత్తం రూ.43,848 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఈ ప్రాజెక్టును 50:50 జాయింట్ వెంచర్‌గా చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో నిర్ణయించాయి. ఇందులో 18 శాతం నిధులను కేంద్రం తన వాటా కింద అందించాల్సి ఉంది. కిలోమీటరుకు రూ.269.83 కోట్లు ఖర్చు అవుతందని ప్రస్తుతం అంచనా వేశారు. డీపీఆర్ ఆమోదంలో జాప్యం జరిగితే అది రూ.300కోట్లు దాటే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

# తమిళనాట మరోమారు సినీ ప్రభంజనం

-మొదటిపేజీ తరువాయి

రీల్ లైఫ్ హీరో నుంచి రియల్ లైఫ్‌లో రాజకీయ నాయకుడిగా ఎంట్రీలోనే ప్రభంజనం సృష్టించారు విజయ్. గతంలో ఎంజిఆర్, జయలిత తరవాత ఇప్పుడు విజయ్ ఆ దిశగా ప్రయాణం మొదలయ్యిందనే చెప్పాలి. రాజకీయాల్లోకి రావాలని రజనీకాంత్ అనుకుని వెనకడుగు వేశారు. కమలహాసన్‌కు కలిసి రాలేదు. 1974 జూన్ 24న విజయ్ జన్మించారు. తల్లి శోభ గాయని, తండ్రి ఎస్ఏ చంద్రశేఖర్ దర్శకుడు. తొలినాళ్లలో కనీసం బాత్రూమ్ కూడా లేని చిన్న గదిలో విజయ్ తల్లిదండ్రులు నివాసం ఉండేవారు. అతడికి ఏడేళ్లు వచ్చేవరకు ఆర్థికంగా సతమతమవుతూనే ఉండేది ఆ కుటుంబం. ఆ తర్వాతే విజయ్ తల్లిదండ్రులు విజయ్‌కాంత్‌తో 'చట్టం ఒరు ఇరుట్టరై' తీశారు. ఈ సినిమా సూపర్ హిట్ అయింది. దీంతో వీరు ఆర్థికంగా స్థిరపడ్డారు. విజయ్ చిన్నప్పుడు చాలా అల్లరి చేసేవాడు. ఎప్పుడూ నవ్వుతూ, అందరినీ ఆట పట్టించేవాడు. కానీ, ఆయన సోదరి మరణం విజయ్ జీవితాన్ని మార్చేసింది. తన చెల్లి విద్య అంటే విజయ్‌కు ప్రాణం. ఆమె చనిపోయిన తర్వాత విజయ్ ఒక్కసారిగా నిశ్శబ్దంగా మారిపోయారు. నేటికీ ఆయన తెరపై అంత ఎనర్జీతో కనిపిస్తున్నా.. బయట మాత్రం చాలా మితభాషిగా ఉండటానికి ఆనాటి విషాదమే కారణమని విజయ్ తండ్రి చంద్రశేఖర్ చెబుతుంటారు. చిన్నప్పటి నుంచి తండ్రిని చూసిన విజయ్ దృష్టి సినిమాల వైపు మళ్లింది. కానీ, 'మీవాడు హీరో ఏంటండీ, అసలు నటుడిగానే పనికిరాడు... బండమొహం వాడిది!' అంటూ ఎవరూ అవకాశాలు ఇవ్వలేదు. దీంతో రూ.60లక్షలు అప్పు చేసి విజయ్ తండ్రే దర్శకుడిగా ఆయనతో సినిమా తీశారు. అలా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఎన్నో ఆశలతో సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్‌కు తొలి ప్రయత్నంలో నిరాశే ఎదురైంది.. ఇప్పుడేం జరిగినా పట్టించుకోకుండా అందరూ ఓపికగా ఉండండి. విజయాన్ని అందుకోవచ్చు' అన్నారు. నాడు చెప్పినట్లు గానే నేడు విజయాన్ని అందుకున్నారు.

# వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐ సస్పెండ్

-మొదటిపేజీ తరువాయి

తాండూరుకు చెందిన ఓ దంపతుల మధ్య నెలకొన్న కేసు విషయంలో నోటీసులు ఇచ్చేందుకు సీఐ సరోజ, ఎస్ఐ రాణి కలిసి రూ.60,000 లంచం డిమాండ్ చేశారు. బాధితుడు తాను అంత ఇవ్వలేనని చెప్పడంతో, చివరికి ఆ మొత్తాన్ని రూ.40,000కు కుదించారు. మార్చి 23న పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోనే సీఐ సరోజ సమక్షంలో ఎస్ఐ రాణి బాధితుడి నుంచి రూ.20,000ల లంచం తీసుకున్నారు. మిగిలిన డబ్బు కోసం ఒత్తిడి చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీనిపై ప్రాథమిక విచారణ జరిపిన ఏసీబీ.. నేరం జరిగినట్లు ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసింది.

**నిందితుల గుర్తింపు..**

సీఐ బి.సరోజ, ఎస్ఐ హెచ్.రాణిలపై క్రిమినల్ మిస్‌కండక్ట్ కేసు నమోదైంది. ఏసీబీ నమోదు చేసిన కేసు, శాఖాపరమైన ప్రాథమిక నివేదికల ఆధారంగా వీరినీ సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. కేవలం ఈ ఒక్క కేసే కాకుండా 498ఏ(గృహ హింస) కేసుల్లోనూ స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు, కౌన్సెలింగ్ పేరుతో దంపతుల నుంచి పెద్దఎత్తున వసూళ్లు చేస్తున్నట్లు వీరిపై గతంలోనూ అనేక ఫిర్యాదులు ఉన్నాయి.

**ప్రజలకు సూచన..**

ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే భయపడకుండా ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కి ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. మహిళల సమస్యలను పరిష్కరించాల్సిన చోట ఇలాంటి అవినీతి జరగడంపై సామాన్య ప్రజలు, సామాజిక కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 4

ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 76 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జనాభ లెక్కల స్వీయ గణన 2027 పై జిల్లా స్థాయి అధికారులకు ఈరోజు సాయంత్రం ప్రతి ఉన్నతాధికారి తమ కింది స్థాయి ఉద్యోగుల వరకు అందరు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో రైతు వారోత్సవాలు





నర్సంపేట మే 04 తెలంగాణ పత్రిక

ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగం గా రైతు వారోత్సవాలు నర్సంపేట మండలం లోని నర్సంపేట, లక్నేపల్లి గురిజాల రాజుపేట మధన్నపేట రైతు వేదికలలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భూమి ఆరోగ్యం మట్టి నమునాలా ఎలా నిల్వ చేయాలి ఈ కార్యక్రమం లో భూమి ఆరోగ్యం మట్టి నమునాలా ఎలా నిల్వ చేయాలి మట్టి నమునా వల్ల రైతుకు కలిగే లాభాలు , వారి లో సన్న రాకల ప్రకుఖ్యత రకల లభ్యత గురించి ఎవరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు చెంద్రావు గురిజాల, యర్రం అనిత రామవరం ఈలోని రజిత లక్నెపల్లి మైబునాయక్ ఇప్పల్తండా సురేష్ ముత్యాలమ్మతండా కౌన్సిలర్ 13;వార్డు మాత్ర రాథోడ్ 2వ వార్డు కంపెల్లి వీణా మండల్ వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్, సంధ్య అబిద్ హుస్సేన్ త్రివేణి మండలం లోని వివిధ గ్రామల రైతులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలు

నర్సంపేట/దుగ్గొండి/ మే 04 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలం దుగ్గొండి రైతు వేదిక నందు ఏర్పాటుచేసిన రైతు వారోత్సవంలో ముఖ్య అతిథిగా నర్సంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు బొమ్మన శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని అధిక దిగుబడులు పొందాలంటే నేల ఆరోగ్యం సమతుల్య ఎరువుల యాజమాన్యం పాటించాలని తెలుపుతూ నేల ఆరోగ్యం- భూసార పరీక్షలు చేయించుకొని వాటి ఆధారంగా ఎరువులు వాడకంను చేపట్టాలని. సమగ్ర పోషక నిర్వహణ- రసాయన సేంద్రియ బయో ఎరువుల సమతుల్య వినియోగం పాటించాలని నేల సారం పెంపొందించాలని అధిక దిగుబడి నాణ్యత పెంచుకోవాలని పర్యావరణ పరిరక్షణ పాటించాలని తెలుపుతూ

**-ఈ నాలుగు పద్ధతిలో అవలంబిస్తే ఖర్చు తగ్గుతుందన**

1. సరియైన ఎరువుల పంటకు అందించడం
2. సరైన సమయంలో మొక్కకు ఎరువులు అందించడం
3. సరియైన మోతాదులో ఎరువుల వినియోగించడం
4. సరియైన విధానంలో మొక్కకు నేలకు రసాయన జీవన ఎరువులను అందించడం వల్ల ఖర్చు తగ్గించుకొని నాణ్యత అధిగవదిబడి సాధించవచ్చని

వ్యవసాయంలో పురాతన పద్ధతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా వ పంటలు పండించినట్టయితే వాటికి మార్కెట్లో అధిక ధర చెల్లించి తీసుకునే అవకాశం ఉందని ఈ ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని మన గ్రామీణ ప్రాంతంలో దొరికే సహజ సిద్ధంగా అందుబాటులో ఉన్న జీవన ఎరువులను ఆడాలని తెలిపారు ప్రభుత్వం సన్న రకాలకు బోనస్ అందిస్తున్నందున రైతులు సన్న ధాన్యము పండించి బోనస్ పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు ప్రభుత్వం వరి సన్నధాన్యాలను నోటిపై చేసిందని అవి బిపిటి 5204 ఆర్ఎన్ఆర్15048 హెచ్ఎంటి సోనా కెఎన్ఎమ్ 1638 డబ్ల్యూ 0962 జేజిఎల్ 1798 కేఎన్ఎం118 రకాలను ఎంచుకోవాలని ఈ కార్యక్రమం ఉద్దేశించి తెలిపారు ఇదే కార్యక్రమంలో"‘ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు “”వరంగల్ పరిశోధనా స్థానం నుండి డాక్టర్ మానస మైక్రో బయాలజీ హాజరై జీవన ఎరువుల యొక్క వృద్ధుని మరియు ఏ విధంగా వాడాలో ఇంటి వద్దనే జీవన ఎరువులు తయారు చేసుకునే విధానాన్ని వివరించారు, డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయనిక ఎరువుల తగ్గించి జీవన ఎరువులు నానో యూరియా నానో డిఏపి జీవన ఎరువులు వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏఈవోలు దుగ్గొండి మండల రైతులు పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ05-05-2026 రోజున నర్సంపేట సిటిజన్ క్లబ్ నందు నర్సంపేట డివిజన్లో స్థాయిలో ఏర్పాటుచేసిన రైతు వారోత్సవానికి ఉద్యానవన పంటలు పండిస్తున్న రైతులు అధిక మొత్తంలో హాజరై ఈ కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం. వ్యవసాయ శాఖ దుగండి మండలం



# నేడు జిల్లాలో ఉపముఖ్యమంత్రి మంత్రుల పర్యటన






**-పటిష్ట భద్రత ఏర్పాట్లు: జిల్లాఎస్పీ మహేష్ బి గీతే**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరవుపేట మండలంలో నేడు ఉపముఖ్యమంత్రి,మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు పర్యటన దృష్ట్యా మండలంలో ఏర్పాట్లను హెలిప్యాడ్ ను ఎస్పీ సోమవారం రోజున స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి,ఎల్లారెడ్డిపేట సి.ఐ వెంకటేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ అనిల్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ సెంటర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



ఇల్లంతకుంట మే 4 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని చికెన్ సెంటర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా భాషు బాయి, అధ్యక్షుడిగా హైదర్, ఉపాధ్యక్షుడిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా వంశీ కృష్ణ ఎన్నికయ్యారు. సలహాదారులుగా మజీద్, జావిద్‌లను నియమించారు. సభ్యులుగా రాజేశం, నజీర్, సలీం, శ్రీను, చాంద్ పాషా ఎన్నికయ్యారు,ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ చికెన్ వ్యాపారుల సమస్యల పరిష్కారానికి, యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## పుష్పాలంకరణ వేడుక - హాజరైన బీఆర్ఎస్ నాయకులు



మంగపేట, మే,04(తెలంగాణ పత్రిక)

ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు, మంగపేట మండలం పాలాయిగూడెం గ్రామంలో జరిగిన పుష్పాలంకరణ వేడుకలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. పాలాయిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిట్ట వెంకటేష్ ,సరూప దంపతుల కుమార్తె అఖిల పుష్పాలంకరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ వేడుకకు ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాటి కృష్ణతో పాటు జిల్లా, మండల స్థాయి బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో చిట్టి మల్ల సమయ్య, యలవర్తి శ్రీనివాసరావు, పూజరి శ్రీనివాస్, దంతనపల్లి నరేందర్, మూగాల రమేష్, ఎర్రంగారి ఆనందం, బియ్యని శ్రీను, పంతం సందీప్, సాయి, మురళి, తిరుపతి, తెల్ల నాగేష్, గంధం నరసింహారావు, జక్కా నరసింహారావు, వీరయ్య, పత్ర సంతోష్, బియ్యం నరసింహామూర్తి, శ్రావణ్ తదితరులు ఉన్నారు. ఈ వేడుకలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని అఖిలను ఆశీర్వదించారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



మంగపేట, మే 04(తెలంగాణ పత్రిక )

మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన ల్యాగల భూపాల్ రెడ్డి(41) ఏటూరునాగారం లో ఇటుకల తయారీ కేంద్రంలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి గత కొన్ని రోజుల క్రితం మృతిచేందాడు.. ఈ వార్త తెలిసుకున్న స్నేహితులు కుటుంబానికి పదో తరగతి 2000-2001 సంవత్సరంలో కమలాపురం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో కలిసి చదువుకున్న 10వ తరగతి పూర్వ విద్యార్థులు చిన్ననాటి మిత్రులు భూపాల్ రెడ్డి కుటుంబానికి సోమవారం 33,500 . రూపాయల ఆర్థిక సహాయాన్ని అతని కూతురు పేరుమీద ఫిక్సడ్ డిపాజిట్ చేసి ఆయన భార్యకు అందజేశారు. భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు భవిష్యత్తులో అండగా ఉంటామని స్నేహితులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారి చిన్న నాటి స్నేహితుడు భూపాల్ రెడ్డి జ్ఞాపకాలను కుటుంబ సభ్యులతో కలిసి పంచుకున్నారు. భూపాల్ రెడ్డి మృతి పట్ల స్పందించి రూ. 33,500 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన మిత్రులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజేష్, ఆళ్ల సుధాకర్, గూడూరు రంజిత్ కుమార్, చంద్రమౌళి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా పర్వతాలు

కామారెడ్డి, మే 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



శంషాబాద్ ఏఎంసీగా విధులు నిర్వహించి బదిలీపై కామారెడ్డికి వచ్చిన టి. పర్వతాలు సోమవారం కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.దఅలాగే, నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి బదిలీపై ఎల్లారెడ్డికి వచ్చిన జగ్జీవన్ ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## పశుగ్రాసాన్ని గోశాలకు తరలించండి : గోశాల చైర్మన్ హరికృష్ణారెడ్డి

ఇల్లంతకుంట, మే 4 తెలంగాణ పత్రిక



వరికోసిన పొలాల్లో గడ్డిని తగలబెట్టకుండా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీకృష్ణ గోశాలకు తరలించాలని గోశాల ట్రస్ట్ చైర్మన్ అయ్యన్నగారి హరికృష్ణారెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. కొందరు రైతులు వరిగడ్డిని తగులబెట్టడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గడ్డిని కాల్చకుండా మూగజీవాలైన గోవులకు ఆహారంగా పంపిస్తే పర్యావరణ పరిరక్షణతో పాటు గోసంపదను పెంపొందించిన వారమవుతామని తెలిపారు. గోపేడ, గోమూత్రంతో పంచగవ్యం లాంటి సేంద్రియ ఎరువుల వాడకం పెరిగి భూసారం మెరుగవడంతో పాటు విషరహిత ఆహారం లభిస్తుందని పేర్కొన్నారు.సోమవారం అనంతారం గ్రామానికి చెందిన జక్కుల స్వామి 30 గడ్డికట్టలు, వెంకట్రావుపల్లెకు చెందిన మీసాల మీనయ్య 30 కట్టలు, వంతడుపులకు చెందిన చింతలపల్లి రాజిరెడ్డి 50 కట్టలు, అదే గ్రామానికి చెందిన హన్మాండ్ల చెలుమారెడ్డి 32 గడ్డికట్టల పశుగ్రాసాన్ని గోశాలకు అందించారు. వారిని ఈ సందర్భంగా హరికృష్ణారెడ్డి అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని రైతులు సేవాభావంతో పశుగ్రాసాన్ని గోశాలకు తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు నారెడ్డి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూసారాన్ని పరీక్షించి.. పంట పొలాలను పరిరక్షించండి..

-హుజురాబాద్ ఏ డి ఏ సునీత..



వీణవంక ప్రతినిధి, మే 4 ( తెలంగాణ పత్రిక).

ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక వారం రోజుల రైతు వారోత్సవాల కార్యక్రమం లో భాగంగా సోమవారం వీణవంక మండలంలోని 5 రైతు వేదికలలో వీణవంక, వల్బపూర్, రెడ్డిపల్లి, కోర్కాల్, చల్లూరు రైతు వేదికలలో భూసారా పరిరక్షణ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ డివిజన్ ఏడిఏ సునీత హాజరయ్యారు. రైతుల ఉద్దేశించి సమావేశంలో మాట్లాడుతూ... రైతు సోదరులు భూమి పరిరక్షణకు భూసారా పరీక్షలు చేయించాలని , శాంపిల్ తీయు విధానం వివరిస్తూ, భూములను పరిరక్షించుకునే దిశగా సేంద్రియ వ్యవసాయాన్ని అవలంబించాలఅన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి గణేష్, ఏ ఈ ఓ లు సంగీత, గౌతమి, అచ్యుత్, శ్రవణ్ ఆయా గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవగిరిపట్నం గురుకుల పాఠశాలలో నాన్ మైనారిటీ అడ్మిషన్లకు రేపు లక్కీడ్రా

ఆత్మకూరు, మే 04:( తెలంగాణ పత్రిక):



ములుగు మండలంలోని దేవగిరిపట్నం తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో నాన్ మైనారిటీ విద్యార్థులకు సంబంధించిన ఐదవ తరగతి అడ్మిషన్ల కోసం లక్కీ డ్రా కార్యక్రమం రేపు (బుధవారం) ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది అడ్మిషన్లకు నాన్ మైనారిటీ విభాగంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో పారదర్శకతను పాటిస్తూ లక్కీ డ్రా పద్ధతిలో ఎంపిక చేయాలని అధికారులు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. లక్కీ డ్రా కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో అధికారుల సమక్షంలో నిర్వహించబడుతుందని, ములుగు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖకు చెందిన డీఎండబ్ల్యూఓతో పాటు అకాడమిక్ కోఆర్డినేటర్ హాజరై పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థుల వివరాలను వెంటనే ప్రకటించడంతో పాటు, తదుపరి అడ్మిషన్ ప్రక్రియపై అవసరమైన సూచనలు అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు. అభ్యర్థుల తల్లిదండ్రులు లేదా సంరక్షకులు లక్కీ డ్రా కార్యక్రమానికి హాజరుకావాలని, ఎంపికైన విద్యార్థులు నిర్దేశిత గడువులోపు అవసరమైన పత్రాలు సమర్పించి అడ్మిషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా నాన్ మైనారిటీ విద్యార్థులకు కూడా గురుకుల విద్యను అందించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఇది మంచి అవకాశం అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## నవ లిమిటెడ్ వారి సహకారంతో ప్రభుత్వ ఆస్పత్రిలో నిరీక్షణాలయం ప్రారంభోత్సవం









భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 4

నవ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా నిర్మించిన పాల్వంచ ప్రభుత్వ వైద్య కేంద్రం నందు " రోగుల సహాయకుల నిరీక్షణాలయం"ను గౌరవ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని నేడు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.సోమరాజు దొర మాట్లాడుతూ రోగులు పడుతున్న ఇబ్బందులను నవ లిమిటెడ్ దృష్టికి తీసుకువెళ్ళగా ఆసుపత్రికి రోగుల కొరకు నిరీక్షణాలయం ను ఏర్పాటు చేయవలసిందిగా అభ్యర్థించిన వెంటనే స్పందించి నిర్మించి నేడు అప్పగించినందుకు నవ మేనేజ్మెంట్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ విద్య వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయడంలో 'నవ లిమిటెడ్' ఎప్పుడు ముందు ఉంటుంది అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డి.జి.యం. ఎ.జి.శంకర్,సివిల్ ఇంజినీర్ శ్రీనివాస్, సి.ఎస్.ఆర్. మేనేజర్ శ్రీనివాస్ రావు, సాబీర్ పాషా,కొత్తగూడెం మేయర్ గణేష్,డిప్యూటీ మేయర్ లలిత కుమారి, డి.సి.హెచ్ డాక్టర్ రవి బాబు,డాక్టర్ డి.రాంప్రసాద్, కార్పొరేటర్స్ ,మున్సిపల్ కమిషనర్ సుజాత, తహశీల్దార్ ప్రసాద్, సి.ఎస్.ఆర్ సిబ్బంది,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జంగంపల్లిలో నాయకమ్మ విగ్రహ ప్రతిష్టాపన





-ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి పాల్గొన్నారు

భిక్కనూరు మే 04 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ నాయకమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి మున్నూరు కాపు సంఘం ఆహ్వానం మేరకు, కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరయ్యారు, అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా నిర్వహించిన హోమాలు శాస్త్రోక్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.వి.ఆర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందనికొనియాడారు, మన పూర్వీకులనుంచి వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను గౌరవించుకుంటూ భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు, మున్నూరు కాపు సంఘం సభ్యులు భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు, ఈ క్రమంలో సంఘం అధ్యక్షులు సభ్యులు గ్రామ కమిటీ ప్రతినిధులు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు

-అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

-రాయపోల్ రైతు కుటుంబానికి ఆర్థికసాయం

ఇబ్రహీంపట్నం మే 04 (తెలంగాణ పత్రిక )



ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశించారు.మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని,రైతులు ధాన్యం కుప్పల వద్ద వేచి ఉండకుండా,ఉదయం వేళల్లోనే తూకం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో కొనుగోలు కేంద్రం వద్ద వడ్డదెబ్బకు గురై,రైతు గౌరయ్య చనిపోయిన ఘటనపై ఎమ్మెల్యే ఆరా తీశారు.కుటుంబసభ్యులను ఓదార్చిన మల్ రెడ్డి....దండుమైలారం సహకార కేంద్రం నుంచి రూ.50వేల తక్షణ ఆర్థికసాయాన్ని అందజేశారు.ప్రభుత్వం నుంచి పరిహారం అందించి, గౌరయ్య కుటుంబానికి అండగా నిలుస్తామని మల్ రెడ్డి భరోసానిచ్చారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులనుఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.... టెంట్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. అవసరమైన మేర సంచులు, తూకం, తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉంచి, వీలైనంత త్వరగా పంపించాలని చెప్పారు. రైతుల పట్ల నిర్లక్ష్యధోరణి ప్రదర్శిస్తే సహించబోనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు, కాంగ్రెస్ నేతలు, తదితరులు ఉన్నారు.

# రహదారుల పై ధాన్యం ఆరబోయద్దూ







-ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్

పాపన్నపేట, ప్రతినిధి మే 04:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలంలోని రహదారుల పై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.సోమవారం ఆయన ఎల్లపూర్,మిన్ పూర్, యూసుఫ్ పేట, కొత్తపల్లి గ్రామాల శివార్లలో మెదక్ బొడ్మట్ పల్లి రహదారి పై ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ. రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ధాన్యం కుప్పల పక్కన రాళ్లు, కర్రలు పెడుతున్నారని రాత్రివేళ అవి వాహనదారులకు కనిపించక పెద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు. వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఖాళీ ప్రదేశాలలో ధాన్యం ఆరబోసు కోవాలన్నారు. ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగితే చర్యలు తప్పవన్నారు. ప్రజల ప్రయోజనార్థం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రైతులు సహకరించాలని సూచించారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ అంజయ్య, కానిస్టేబుల్ లు ప్రవీణ్, వసంత్, మధు తదితరులున్నారు.

# నిర్మాణ రంగ కార్మికుల పిల్లల కోసం దేశంలోనే తొలిసారిగా వర్క్ సైట్ స్కూల్: సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్







**-చిన్నారుల భవిష్యత్తుకు భరోసానివ్వడం మనందరి బాధ్యత: సీఎంసీ కమిషనర్ సృజన**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మే 04,(తెలంగాణ పత్రిక)

నార్సింగిలోని రాజపుష్ప లేబర్ క్యాంప్‌లో వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక 'వర్క్ సైట్ స్కూల్'ను సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మరియు సీఎంసీ కమిషనర్ సృజన కలిసి ప్రారంభించారు. తెలంగాణ విద్యాశాఖ, మున్సిపల్ శాఖ మరియు రాజపుష్ప ప్రాపర్టీస్ సంయుక్త భాగస్వామ్యంతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివిధ రాష్ట్రాల నుండి బతుకుదెరువు కోసం వచ్చిన కార్మికుల పిల్లలకు రక్షణతో కూడిన విద్యా వాతావరణాన్ని కల్పించడమే ఈ పాఠశాల ప్రధాన ఉద్దేశ్యం. ఈ విద్యా కేంద్రం ద్వారా చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భవిష్యత్తు లభించనుంది.ఈ సందర్భం గా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ,, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో వలస కార్మికుల శ్రమ ఎంతో ఉందని, వారికి రక్షణ కల్పించి భరోసానివ్వాల్సిన బాధ్యత మనపై ఉందని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. సర్వ శిక్ష అభియాన్ మరియు అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్న భోజనం అందించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ శాఖలైన జిహెచ్ఎంసి, రెవెన్యూ, లేబర్ డిపార్ట్మెంట్‌లతో పాటు ప్రైవేట్ సంస్థలు, ఎన్జీవోలు మరియు డెవలపర్లు సమిష్టిగా పనిచేస్తేనే అద్భుతమైన ఫలితాలు వస్తాయని తెలిపారు. చిన్నారులు ఈ దేశానికి ఆస్తి అని, వారిలో మంచి విలువలు నింపి, గొప్ప పౌరులుగా తీర్చిదిద్దడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ దిశగా ముందుకొచ్చిన రాజపుష్ప ప్రాపర్టీస్ వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. లేబర్ క్యాంపుల్లో సరైన రక్షణ, మార్గదర్శనం లేని చిన్నారులు పెడదోవ పట్టే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మత్తు పదార్థాలకు బానిసలైన వారి వల్ల ఈ పిల్లలపై అఘాయిత్యాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అంగన్వాడీ తరహా కేంద్రాల ద్వారా పిల్లలకు క్రమశిక్షణ, మంచి ప్రవర్తన నేర్పించి, వారిని నేరాల బారిన పడకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం సైబరాబాద్ లో 100 కు పైగా లేబర్ క్యాంపుల్లో ఉన్న వేలాదిమంది చిన్నారులకు చదువు చెప్పించే బాధ్యతను ప్రతి ఒక్కరూ పంచుకోవాలని కోరారు. ముఖ్యంగా పిల్లలకు వారి మాతృభాషలోనే విద్యాబోధన చేయడం ద్వారా వారు త్వరగా నేర్చుకుంటారని సూచించారు. తక్కువ సమయం లో ఇంత చక్కటి ఆలోచన కు కార్యరూపం కల్పించిన నార్సింగి స్టేషన్ హౌస్ అధికారి హరికృష్ణా రెడ్డి కి సీపీ అభినందనలు తెలిపారు.సీఎంసీ కమిషనర్ సృజన మాట్లాడుతూ,, హైదరాబాద్ నగరాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపే క్రమంలో కేవలం రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనే కాకుండా, కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌ను కూడా ఒక బాధ్యతగా తీసుకుంటామని సీఎంసీ కమిషనర్ సృజన తెలిపారు. బతుకుతెరువు కోసం వలస వచ్చిన కార్మికుల పిల్లలకు కనీస హక్కులు, సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన చేసిన సైబరాబాద్ సీపీ ని ఆమె అభినందించారు.ఈ పిల్లలకు విలాసవంతమైన జీవితం ఇవ్వలేకపోయినా, ఒక మంచి వాతావరణాన్ని, భద్రతను కల్పించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ వర్క్ సైట్ స్కూల్ కార్యక్రమం ఒక రోజుకు పరిమితం కాకుండా, ఒక శాశ్వత వ్యవస్థలా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఇందుకోసం సీఎంసీ తరపున కేర్ టేకర్లను ఏర్పాటు చేయడంతో పాటు, పిల్లల వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. వలస కార్మికుల పిల్లలు సురక్షితమైన ప్రదేశంలో పెరుగుతూ, సమాజంపై నమ్మకంతో గొప్ప పౌరులుగా ఎదగాలని, ఈ దిశగా పోలీస్ శాఖతో కలిసి సైబరాబాద్ మున్సిపాలిటీ పూర్తిస్థాయిలో పనిచేస్తుందని కమిషనర్ సృజన స్పష్టం చేశారు.రాజపుష్ప ఫౌండేషన్ శ్రీమతి పుష్పలీల మాట్లాడుతూ,, ప్రస్తుతం ఈ క్యాంప్ లో జార్ఖండ్, ఒడిశా, యూపీ, అస్సాం వంటి రాష్ట్రాల నుండి వచ్చిన 58 మంది పిల్లల కోసం ప్రత్యేక విద్యా వసతులు కల్పించామన్నారు. వీరి కోసం విద్యాశాఖ నుండి ఒకరు, రాజపుష్ప ప్రాపర్టీస్ తరపున ఒక మహిళా టీచర్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. దేశంలోనే ఈ తరహాలో ఒక పూర్తిస్థాయి పాఠశాలను వర్క్ సైట్ వద్ద ప్రారంభించడం ఇదే మొదటిసారి కావచ్చునని ఆమె అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ఇటువంటి పాఠశాలలను రాజపుష్ప ఫౌండేషన్ తరపున శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేసి, కార్మికుల బిడ్డలకు విద్యా ప్రోత్సాహాన్ని అందిస్తామని ఆమె స్పష్టం చేశారు.రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి సుశీంద్ర రావు మాట్లాడుతూ,, వలస కార్మికుల బిడ్డలందరికీ విద్యను చేరువ చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. సమగ్ర శిక్షా అభియాన్ కింద లేబర్ క్యాంపుల్లోని పిల్లలకు పాఠశాల వసతి కల్పించి, వారు చదువుకునేలా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు విద్యా హక్కు కల్పించే దిశగా ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. మధ్యహ్న భోజన వసతి కూడా అక్షయ పాత్ర ద్వారా అందచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, కూకట్‌పల్లి ఏడీసీపీ సుదర్శన్, రాజ పుష్ప ఎండి మహేందర్ రెడ్డి, నార్సింగి ఎస్‌హెచ్‌ఓ హరికృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణి అర్జీల పరిష్కారంపై దృష్టి సారించాలి





**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-ప్రజావాణికి 220 దరఖాస్తుల రాక**
**-డివిజన్ స్థాయిలో ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే04, తెలంగాణ పత్రిక

ప్రజావాణి అర్జీలపై అధికారులు దృష్టి సారించి, పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 220 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

**-డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నేటి నుండి డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ఆర్డీఓ లు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతీ సోమవారం నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉద్యాన శాఖ అవగాహన కార్యక్రమాలు

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ,మే 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు, అలాగే ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.ఈ కార్యక్రమాలు 05.05.2026 తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడనున్నాయి.

**-కార్యక్రమ స్థలాలు:**

ఎస్వీ గార్డెన్స్, భిక్నూర్, భిక్నూర్ మండలం మా గార్డెన్స్, తాడ్వాయి, తాడ్వాయి మండలం రైతు వేదిక, నస్రుల్లాబాద్, నస్రుల్లాబాద్ మండలంసాయగౌడ్ రైతు తోట, జుక్కల్, జుక్కల్ మండల.ఈ కార్యక్రమంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు విస్తరణకు సంబంధించిన అవకాశాలు, ఆధునిక సాగు పద్ధతులు, కూరగాయల సాగు, అలాగే లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల పై సమగ్ర సమాచారం అందించబడుతుంది. కావున సంబంధిత గ్రామాల రైతు సోదరులు ఈ అవగాహన కార్యక్రమాలకు అధిక సంఖ్యలో హాజరై, అందిస్తున్న సమాచారాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని కలెక్టర్ తెలిపారు.



## ఉపాధి హామీ సేవల వేగవంతానికి కంప్యూటర్ల పంపిణీ

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**



కామారెడ్డి ,మే 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం నుండి సరఫరా చేసిన కంప్యూటర్లను కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లాలోని 25 మండలాల ఎంపీడీఓలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "ఉపాధి హామీ పథకంలో పారదర్శకత, వేగవంతమైన సేవల కోసం ప్రతి ఎంపీడీఓ కార్యాలయంలో కంప్యూటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ సిబ్బంది మస్టర్లు, మెజర్‌మెంట్ బుక్‌లు, బిల్లులు ఆన్‌లైన్‌లోనే పూర్తి చేయాలి. కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా ఈ కంప్యూటర్లను సద్వినియోగం చేసుకోవాలి" అని ఆదేశించారు.జిల్లాలోని 25 మండల పరిషత్ కార్యాలయాల్లో ఉపాధి హామీ విభాగాల వినియోగం కోసం ఈ కంప్యూటర్లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, జిల్లా జెడ్పీ సీఈఓ చందర్, డీఆర్డీఓ ఎం. సురేందర్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాప్రజావాణికి 97 దరఖాస్తులు

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**




కామారెడ్డి ,మే 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాకలెక్టరేట్ లోని సమావేశం మందిరం లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం మొత్తం 97 దరఖాస్తులు అందినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలనుకలెక్టర్‌కు అందజేశారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ల ధ్వంసం పై పలు గ్రామాల ప్రజలు ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు

వీణవంక ప్రతినిధి, మే 4( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలంలోని పలు గ్రామాలలో ఇసుక లారీల రాకపోకలతో, రోడ్లు ధ్వంసం అయ్యాయంటూ హిమ్మత్ నగర్, రెడ్డిపల్లి, రామకృష్ణాపూర్, పోతిరెడ్డిపల్లి, కొండపాక గ్రామాలకు చెందిన గ్రామ ప్రజలు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హిమ్మత్ నగర్, రెడ్డిపల్లి, రామకృష్ణాపూర్, పోతిరెడ్డిపల్లి, కొండపాక గ్రామాల్లో ఇసుక లారీలు అధిక బరువుతో వెళ్లడంతో, ఆర్ అండ్ బి రోడ్లు ధ్వంసమై, రోడ్డు గుంతల మయం కాగా, వాహనదారుల రాకపోకలకు ప్రాణ సంకటంగా మారిందని, మూలల వద్ద భారీ గుంతలతో వాహనదారులు ఎన్నో ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని, వెంటనే జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లా ఆర్ అండ్ బి అధికారులు రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టి, మా గ్రామాలలో దుమ్ము ధూళితో రోగాల బారిన పడుతున్న ప్రజలను కాపాడి , ప్రయాణికులను, వాహనదారులకు సురక్షిత గమ్యాన్ని చేరే విధంగా రోడ్ల నిర్మాణం చేపట్టాలని గ్రామాల ప్రజలు కోరుతున్నామన్నారు. జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వారిలో గెల్లు మల్లయ్య యాదవ్, గెల్లు రమేష్ యాదవ్,కర్నాకంటి భాస్కర్ రెడ్డి, నల్ల శ్రీనివాస్ రెడ్డి, బి వెంకన్న, బి వేణు, ఆర్ సమ్మయ్య తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

**-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్**



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 04 ఏప్రిల్

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి నేరుగా విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా అధికారులను సంప్రదించాలని ఎస్పీ తెలిపారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం పెరిగిందని ఎస్పీ తెలిపారు.

## షబ్బీర్ అలీ ని కలిసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు



కామారెడ్డి, మే 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గ నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ ని హైదరాబాదులోని ఆయన నివాసంలో సోమవారంమర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనీ నూతనంగా నియమితులైన మండల అధ్యక్షులను కోరడం జరిగింది. గ్రామ గ్రామాన తిరిగి మండల కమిటీలను యువజన కాంగ్రెస్ కమిటీలను నియమించాలని షబ్బీర్ అలీ కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, నూతన మండల అధ్యక్షులు పాత రాజు, ఆశబోయిన శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, నోషిలాల్, మాజీ మండల అధ్యక్షులు అనంత్ రెడ్డి, సుతారి రమేష్, కౌన్సిలర్ మోతిలాల్, మాజీ జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఇంద్రాసేన రెడ్డి, సర్పంచులు ఇరేణి నర్సయ్య, సదర్ నాయక్, అనిల్, సంతోష్ రెడ్డి, సంతోష్ భూక్యా, స్వామి, రావుల వినోద ప్రభాకర్, మల్లేష్, సంజీవ్, సీనియర్ నాయకులు భూమాగౌడ్, సుదర్శన్, అబ్రబోయిన స్వామి, లింబాద్రి, భాశెట్టి నాగన్న, శంకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, శ్రీకాంత్, శ్రవణ్, ప్రేమయ్య, వినీత్, యువజన కాంగ్రెస్ నాయకులు తతిదారులు పాల్గొన్నారు.

## అగ్రానమీలో డాక్టరేట్ పొందిన మీసాల శ్రీజ

ఇల్లంతకుంట మే 4 తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి చెందిన మీసాల శ్రీజ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి వ్యవసాయ శాస్త్రం-అగ్రానమీలో పీహెచ్‌డీ పట్టా పొందారు. 2021-2026 విద్యా సంవత్సరానికి గాను పీహెచ్‌డీ పూర్తి చేసిన శ్రీజ పరిశోధనకు డాక్టర్ బి. పద్మజ, ప్రిన్సిపల్ సైంటిస్ట్ గైడ్‌గా వ్యవహరించారు. వైవా పరీక్షకు బాహ్య పరిశీలకులుగా తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం సైంటిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. మురళి హాజరై పట్టా అందజేశారు.శ్రీజ తల్లి మీసాల హంసలీల అంగన్‌వాడీ టీచర్‌గా, తండ్రి మీసాల రాజమౌళి పత్రిక విలేకరిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం ఆమె తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలోని బాబూ జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాలలో టీచింగ్ అసోసియేట్‌గా పనిచేస్తున్నారు.ప్రాథమిక విద్యను తాళ్లల్లపల్లె ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేసిన శ్రీజ, 5 నుంచి 10వ తరగతి వరకు తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలోని బాలికల గురుకుల పాఠశాలలో చదివి పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంటర్మీడియట్‌ను హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య కళాశాలలో, బీఎస్సీ (అగ్రికల్చర్) రాజేంద్రనగర్‌లోనిప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో, ఎమ్మెస్సీ (అగ్రానమీ) ఒడిశా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పూర్తి చేశారు.సాధారణ కుటుంబం నుంచి వచ్చి డాక్టరేట్ పట్టా అందుకున్న శ్రీజను బంధువులు, మిత్రులు, మండల ప్రజలు అభినందించారు.

# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి






**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 04 ఏప్రిల్

ఎక్కువ ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు.భూసార పరీక్షల విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవ కార్యక్రమాలు మెదక్ జిల్లాలో పలు రైతు వేదికలలో ఘనంగా జరుగుతున్నా యన్నారు. సోమవారం మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ కౌడిపల్లి రైతు వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలైన కూరగాయలు, పూల మొక్కలు సాగు చేసుకోవాలని సూచించారు. కౌడిపల్లి, చేగుంట, తూప్రాన్ లో కొందరు రైతులు ఆ దిశగా సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరలో ఉంది కనుక మార్కెట్ చేసుకోవడానికి సులువుగా ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "రైతు వారోత్సవాలు--2026" కార్యక్రమాన్ని జిల్లాలో మే 04 నుండి మే 09 వరకు అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, రైతు వేదికలు, క్లస్టర్ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, ప్రజాభిమానాన్ని పొందేలా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఉత్పత్తి వ్యయాల పెరుగుదల, మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ పద్ధతులు అవలంబించడం అత్యవసరమని తెలిపారు. అందుకోసం రైతు వారోత్సవాల ద్వారా ప్రతి రైతుకు నేరుగా చేరుకుని, క్షేత్రస్థాయిలో సమగ్ర అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఒక్క రైతు కూడా మిగలకుండా కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, రైతు వేదికలను కేంద్రబిందువుగా చేసుకుని రైతులతో ముఖాముఖి సమావేశాలు, క్షేత్ర ప్రదర్శనలు, సాంకేతిక సదస్సులు, ప్రత్యక్ష శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, స్థానిక వ్యవసాయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణికి 89 ఫిర్యాదులు ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి







**-అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి**

రంగారెడ్డి జిల్లా, మే 04,(తెలంగాణ పత్రిక)

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 89 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి వినిపిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖల జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అందిన ఫిర్యాదుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 24 కాగా, ఇతర శాఖలకు సంబంధించినవి 65 ఉన్నాయి. మొత్తం 89 దరఖాస్తులు నమోదయ్యాయి. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ నుండి ప్రారంభమైన రైతు వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని సమగ్రంగా వివరించి, వారికి అవగాహన కల్పించాలని తెలిపారు.అదేవిధంగా జనాభా గణన--2027 కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకుని సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని తెలిపారు.ఏప్రిల్ 26 నుండి ప్రారంభమైన ఈ స్వీయ గణన కార్యక్రమం మే 10 వరకు కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ se.census.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు. అనంతరం సర్వే నిమిత్తం ఇంటికి వచ్చే గుర్తింపు పొందిన ఉద్యోగులకు తమ ఐడి వివరాలు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ధర్నా బాటపట్టిన మొక్కజొన్న రైతన్నలు

**-అకాల వర్షంతో కళ్ళంలోని మక్కలు ఆగమైతే ఆదుకునేది ఎవరు?**

**-ఇన్ని రోజులైనా రైతుకు సరిపడ టార్పాలిన్ అందివ్వని అధికారుల నిర్లక్ష్యం?**

**-రైతులంటే ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు ఇంత నిర్లక్ష్యమా?**

గూడూరు మండల ప్రతినిధి మే 04. (తెలంగాణ పత్రిక)




మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని 365 జాతీయ రహదారిపై మొక్కజొన్న రైతులు ధర్నా చేసిన ఘటన గూడూరు మండల కేంద్రంలో తీవ్ర రూపం దాల్చింది. రైతుల పక్షపాతి ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వమని, ప్రతి మొక్కజొన్న గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొంటుందని, హడావిడిగా ఆడంబరాల మధ్యన మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభోత్సవాలు చేసి, పేపర్ ప్రకటనలకు మాత్రమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిమితమైందని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అకార వర్షాలు పడి పండిన మొక్కజొన్న తడిసి ముద్దై, రైతులు నష్టాల బాట పడితే! రైతులు పండించిన పంట మొత్తానికి నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందా?. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందా?. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఇన్ని రోజులు గడుస్తున్నా?, మహాసముద్రం లాగా పేరుకుపోయిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రంలోని రైతులకు కేవలం 20 టార్పాలిన్ పట్టాలను కేటాయించడంపై, సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వానికి, ప్రభుత్వ ఉన్నతాధికారులకు రైతులపై ఎంత చిత్తశుద్ధి ఉందో? తేటతెల్లమైందని రైతులు బాధతప్త హృదయాలతో తమ ఆవేదనను రైతులు వ్యక్తం చేశారు. ఎండనక, వాననక ఆరుగాలం కష్టం చేసి మొక్కజొన్న పంటను పండించి కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే!, నేడు భానుడి ప్రతాపానికి రైతులు కొనుగోలు కల్లాలలో పరితపిస్తుంటే?, 14% మ్యాచర్ వచ్చిన రైతులు రోజుల తరబడి నిరీక్షించినా?, మొక్కజొన్నలను కాంటాలు పెట్టడంలో కొనుగోలు కేంద్రం యాజమాన్యం అలసత్వం వహిస్తూ... తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కాంటాలు వేసిన బస్తాలను తరలించడం లో కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోవడంతో, రైతన్నలు ఆందోళన బాట పట్టారు. జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నాను కొనసాగించారు. తక్షణమే ఆర్డిఓ గూడూరు మండల కేంద్రానికి రావాలని, అధికార పూర్వకంగా రైతులకు హామీ ఇవ్వాలని, త్వరితగతిన కొనుగోలు కేంద్రంలోని మొక్కజొన్నలను అన్నింటిని కాంటాలను వేసి, లారీల ద్వారా గోదాములకు తరలించాలని, ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రభుత్వ ఉన్నతాధికారులపై చర్యలు చేపట్టాలని, మహబూబాబాద్ ఆర్డిఓ గూడూరు మండల కేంద్రానికి తరలివచ్చి, రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని, లేకుంటే తీవ్రస్థాయిలో ఆందోళన ఆందోళన కార్యక్రమాలను ఉదృతంగా చేపడుతామని రైతులు హెచ్చరించారు. తదానంతరం గూడూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వర్స వినయ్ కుమార్ మాట్లాడుతూ.. గోదాములలో ఖాళీ లేక, సరిపడే అమాలి కూలీల వెలితి వలన రవాణా మందకొడిగా కొనసాగుతుందని, దీన్ని రైతులు అందరూ పెద్ద మనసుతో అర్థం చేసుకోవాలని నచ్చజెప్పి, అదేవిధంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం యాజమాన్యం త్వరితగతిన కాంటాలు వేసి, రైతులకు ఊరట కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తదానంతరం రైతుల ధర్నాను విరమింపజేశారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామిని దర్శించుకున్న యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయనందన్ రెడ్డి

-ఘన స్వాగతం పలికి, శాలువతో సత్కరించిన గ్రామస్తులు..

-ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి..



వీణవంక ప్రతినిధి, మే 4 (తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. నూతనంగా నిర్మించబడిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని పాడి ఉదయనందన్ రెడ్డి వారి అనుచరులతో కలిసి దర్శించుకున్నారు. మల్లారెడ్డిపల్లి గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాడి ఉదయనందన్ రెడ్డి మాట్లాడుతూ. దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాదని, అవి మన సంస్కృతి సాంప్రదాయాలకు జీవంపోసే పవిత్ర కేంద్రాలని అన్నారు. దేవాలయాలు తరతరాలుగా చరిత్రకు అద్దం పట్టే స్థావరాలుగా నిలుస్తాయని, అంతేకాక ఆధ్యాత్మిక కేంద్రాలుగా కూడా విరజిల్లుతాయని, రాబోయే తరాలకు మన సంస్కృతిని అందించే వారసత్వ సంపదగా ఉంటాయని ఆయన గర్వంగా పేర్కొన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, గ్రామస్తులు మాట్లాడుతూ. గుడి నిర్మాణానికి ఆర్థికంగా సహకరించిన పాడి ఉదయ నందన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, ఎం .సమ్మిరెడ్డి దూలం అంజిగౌడ్, కిరణ్, నాని యాదవ్, మంతెన శ్రీధర్, సముద్రాల బిక్షపతి, తాళ్లపెల్లి కుమారస్వామి, దాసారపు లోకేష్, వంశీ కృష్ణ, చెందు, సిరిగిరి శేఖర్, పస్తాం కుమార్, తోట్ల రాకేష్, సుదర్శన్ ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేలల సంరక్షణ.. ఎరువుల వినియోగం కీలకం







-భూసార పరీక్షలు చేయించాలి

-సన్న వడ్లు, ఆయిల్ పామ్ సాగు చేయాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 04, తెలంగాణ పత్రిక

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాల సందర్భంగా నేలల సంరక్షణ.. ఎరువుల యాజమాన్యం.. ప్రకృతి వ్యవసాయం, సన్న వడ్లు, ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కార్యక్రమం సాగులో నేలల సంరక్షణ.. ఎరువుల వినియోగం కీలకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాల సందర్భంగా నేలల సంరక్షణ.. ఎరువుల యాజమాన్యం.. ప్రకృతి వ్యవసాయం, సన్న వడ్లు, ఆయిల్ పామ్ సాగు పై తంగళ్లపల్లి మండలం తాడూరు గ్రామంలోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ముందుగా జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. నేలల సంరక్షణ పై ప్రతిజ్ఞ చేశారు. సన్న వడ్లు, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు సాగులో యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం, దిగుబడి, సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వ బోనస్ తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతులను సన్మానించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. అరైవ్.. అలైవ్ కింద వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు, నిబంధనలపై అవగాహన కల్పించామని తెలిపారు. డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు.మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. పోషకాహారం, ఇతర సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు కొలుస్తారని, ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్యం, పోషకాహారం అందిస్తారని తెలిపారు.ఈ నెల 04 వ తేదీ నుంచి 09 వ తేదీ వరకు రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేలలు అన్ని ఒకే పోషకాలతో ఉండవని పేర్కొన్నారు. ఒక్కో నేలలో ఒక్కో విధమైన పోషకాలు ఉంటాయని వెల్లడించారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించాలని, దీంతో భూసార వివరాలు వస్తాయని తెలిపారు. దానికి అనుగుణంగా నేలలో ఏ పంట వేయాలి.. ఏ ఏ ఎరువులు, పురుగు మందులు ఎంత మోతాదులో వినియో గించాలో తెలుస్తుందని వెల్లడించారు.ఇష్టారీతిన ఎరువులు, పురుగు మందులు వాడటంతో నేల నిస్సారం అవుతుందని తెలిపారు. ఇష్టారీతిన ఎరువులు, పురుగు మందులు వాడిన పంట ఉత్పత్తుల వినియోగంతో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులు కచ్చితంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సాగు చేయాలని సూచించారు.

**-సన్నవడ్లు సాగు చేయాలి**

రేషన్ దుకాణాలు, రెసిడెన్షియల్ విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. అందరూ సన్న బియ్యం వినియోగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లు సాగు చేసే రైతులకు బోనస్ అందిస్తుందని వివరించారు. విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు సన్న వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు.అధిక దిగుబడి, లాభాలు ఉన్న ఆయిల్ పామ్ ను రైతులు సాగు చేయాలని సూచించారు. మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్, అంతర పంటల సాగుకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రారంభించారని గుర్తు చేశారు. రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్, డీపీఓ షర్ఫుద్దీన్, వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా రైతు వారోత్సవాలు





గూడూరు మండల ప్రతినిధి:- మే 04. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక, 99 రోజుల ప్రణాళిక లో భాగంగా, సోమవారం రోజున నిర్వహించనున్న, రైతు వారోత్సవం కార్యక్రమం ను గూడూరు రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగం, పంట రుణాలు, వ్యవసాయ యాంత్రీకరణ వంటి అంశాలపై, రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యవసాయ శాఖ వారు అందించే సలహాలు సూచనలు అందుకున్నారు. మెరుగైన దిగుబడులు సాధిస్తారని ఆశిస్తున్నామని, మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, బొల్లేపల్లి సర్పంచ్ మహేష్ , మచ్చర్ల సర్పంచ్ , నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేశ్ రెడ్డి , రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో వైభవంగా మల్లికార్జున స్వామి కల్యాణం

-పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం మే 04 ( తెలంగాణ పత్రిక )

ఇబ్రహీంపట్నం కేంద్రంలోని యాదవ సోదరుల కులదైవమైన మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవాల సందర్భంగా యాదవ సోదరుల ఆహ్వానం మేరకు కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ మేరకు భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం ప్రాంత ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిక్కిరిసి, మంగళవాయిద్యాలు, వేదమంత్రాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యాదవ సోదరుల ఐక్యత,సంప్రదాయాల పరిరక్షణలో ఇలాంటి కల్యాణ మహోత్సవాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త కుర్మ శివకుమార్, మంగమ్మ, ఈసీ శేఖర్ గౌడ్, మంకాల దాసు,ముత్యాల రాజశేఖర్, కౌన్సిలర్లు, రామచందర్ ,దారు రాఘవేందర్, యాదవ సంఘం అధ్యక్షుడు ముంత శంకర్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఎలిగపల్లి ఐలయ్య యాదవ్, యాదవ సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాలు కాలిపోయిన వ్యాపారులకు అండగా ఉంటా

-కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి



కామారెడ్డి ,మే4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పాత బస్టాండ్ వద్ద కాలిపోయిన 18 పూల, పండ్ల దుకాణాలను నేడు కౌన్సిలర్ల బృందంతో పరిశీలించి , వ్యాపారస్థులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన వ్యాపారస్తులతో మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల దుకాణాలు కాలిపోవడం దురదృష్టకరం అని, వ్యాపారస్థులు వ్యాపార సామాగ్రి , దుకాణం నిర్మాణం మొత్తం నష్టపోయారని అన్నారు. అక్కడ ఉన్న 22 దుకాణ దారుల వివరాలు పూర్తి సమాచార ఇవ్వాలని, వారికి సాధ్యమంత తొందరగా ప్రభుత్వం తరుపున ఐరన్ నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. అంత లోపు కాలిపోయిన వస్తువులను అన్నింటినీ తీసేసి స్థలం చదును చేయాలని సూచించారు. కాలిపోవడం ద్వారా నష్టపోయిన మొత్తం లో ప్రభుత్వం తరుపున రావాల్సిన పరిహారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

## వర్షాల దృష్ట్యా ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేసి ధాన్యాన్ని తరలించాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, మే 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



అకాల వర్షాల నేపథ్యంలో వరి కొనుగోళ్లపై అధికారులకు కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆదేశాలు అకాల వర్షాల నేపథ్యంలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లాలోని డివిజన్‌ల వారీగా వరి కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు.బాన్సువాడ డివిజన్ పరిధిలోని బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్, పిట్లం, నిజాంసాగర్, జుక్కల్ మండలాల్లో వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. అకాల వర్షాల దృష్ట్యా పీపీసీల నుండి వరిని వెంటనే తరలించాలని, తార్పాలిన్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఆర్డీఓ బాన్సువాడ, సంబంధిత ఎంపీడీఓలు, సివిల్ సప్లై అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి, గాంధారి, లింగంపేట్, తాడ్వాయి, సదాశివనగర్, నాగిరెడ్డిపేట మండలాల్లో వరి నిల్వలు తడవకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, వరిని సురక్షితంగా నిల్వ చేయాలని సూచించారు.జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రైతుల ప్రయోజనాలను కాపాడేలా సంబంధిత అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## మీర్జాంపల్లి తాండకి చెందిన మహిళా అదృశ్యం

తెలంగాణ పత్రిక జహీరాబాద్ (ప్రతినిధి)మే 04,



సంగారెడ్డి జిల్లా లోని మొగుడంపల్లి మండలంలోని మీర్జాంపల్లి తాండకు చెందిన నెనావత్ రేఖాబాయి (40) సంవత్సరాల వయస్సు గలమహిళా గత 10సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.గత నెలలో 27వ తేదీన వారి భర్త ఐన నెనావత్ పాండు మరియు వారి కొడుకు కలిసి హైదరాబాద్ లోని ఎర్రగడ్డ ఆసుపత్రి కి మందుల నిమిత్తం వెళ్లగా, అదే రోజున రేఖాబాయి ఇంట్లోనే ఒంటరిగా ఉన్నారు.అదే రోజునా సాయంత్రం సుమారు 06:00 గంటలకు ఆమె భర్త,కొడుకు తిరిగి ఇంటికి రాగానే ఆమె ఇంట్లో లేకపోవడంతో,దగ్గరలో ఉన్న బంధువులు,కుటుంబ సభ్యుల దగ్గర వెతికిన ఆచూకీ దొరకలేదు. అనంతరం వారి భర్త అయిన పాండు దగ్గరలో ఉన్న చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ కి వెళ్లి పిర్యాదు చేసారు.సంబందించిన సమాచారం మేరకు ఎస్.ఐ రాజేందర్ రెడ్డి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి.



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 04:

జిల్లాలోని నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మే8న ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే మెగా జాబ్ మేళా పోస్టర్ ను అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి,ఆర్ డి ఓ వెంకటేష్,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా మే 8న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డీఈఈట్,టాస్క్,ఉపాధి కల్పన కార్యాలయ సమన్వయంతో సుమారు 100 ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయని తెలిపారు. ములుగు జిల్లాలోని లోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జాబ్ మేళా సమాచారం ప్రతి ఒక్కరికీ చేరేలా వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియాను ఉపయోగిస్తూ ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసేవారికి సమాచారం చేరేలా చూడాలని, టాస్క్ లో నమోదు చేసుకున్న యువతకు కూడా సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన క్రీడల శాఖ అధికారి బి.రామ్మోహన్,ఉపాధి కల్పన అధికారి కొమురయ్య,పౌర సంబంధాల అధికారి ఎండి రఫీక్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

-ప్రారంభించిన వేలుబల్లి గ్రామ సర్పంచ్ వద్ద అక్షయ్ వర్మ



కొత్తగూడ మండల ప్రతినిధి మే 04. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని వేలుబెల్లి గ్రామంలో, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభోత్సవం చేసిన, స్థానిక సర్పంచ్ వజ్జ అక్షయ్ వర్మ. తధానంతరం ఆయన మాట్లాడుతూ... రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొజ్జ సునీల్ , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వజ్జ సారయ్య, రాజు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ స్టేజి వద్ద రైతుల ధర్నా

-కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన
-కొనుగోలు కేంద్రాలలో అధిక ధూపం వేస్తున్నారని, సమయానికి లారీలు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 4



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట నాగంపేట రైతులు పెద్దమ్మ స్టేజి కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో అధిక తూకం వేస్తున్నారని, సమయానికి లారీలు రాక ధాన్యం బస్తాలు నిల్వ ఉంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు సంఘటన స్థలానికి తహసిల్దార్ మారుతి రెడ్డి పోలీసులు చేరుకొని రైతులను శాంతింప చేశారు

## పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి -పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి









-కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 4:

పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు వాకాటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొనగా, ములుగు కలెక్టరేట్ నుండి జిల్లా అదనపు కలెక్టర్‌సి. హెచ్. మహేందర్.జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పిపిసి కేంద్రాలకు మొత్తం 21.34 లక్షల మెట్రిక్ టన్నుల వరి చేరగా ఇప్పటి వరకు 13.32 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసినట్లు తెలిపారు. వరిని తక్షణమే కొనుగోలు చేయాలని, హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల తడిసిన వరిని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు.రైతులకు వాతావరణ హెచ్చరికలను నిరంతరం అందించాలని, జిల్లా స్థాయిలో తగినంత టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని పిపిసి కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. మెరుపు,వానల సమయంలో రైతులు కరెంట్ స్తంభాలు, పెద్ద చెట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ సి. హెచ్. మహేందర్.జి అధికారులతో సమీక్ష నిర్వహించి ఎఫ్ఏక్యూ వరి తక్షణమే లిఫ్టింగ్ చేయాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు ఎలాంటి ఆలస్యం లేకుండా సమయానికి పూర్తి చేయాలని, గన్నీ బ్యాగుల కొరత లేకుండా అవసరానికి అనుగుణంగా నిల్వలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. రైతులు గన్నీ బ్యాగులు తీసుకువస్తే వాటికి కూడా ప్రభుత్వం చెల్లింపులు చేస్తుందనే విషయాన్ని విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. హమాలీల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ట్రక్ షీట్లు సమయానికి జెనరేట్ చేయాలని, వరి నాణ్యతను నిరంతరం పరిశీలించాలని తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో ట్రాక్టర్, హమాలి చార్జీలపై పిపిసి కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్,డి ఆర్ డి ఓ చంద్రశేఖర్,డి.ఎం. కృష్ణవేణి, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి





-ములుగు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ
-జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్.జి

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 04:

ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్.జి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సి. హెచ్.మహేందర్.జి,డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆర్ డి ఓ వెంకటేష్ ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 55 దరఖాస్తులు రాగా వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 12,పెన్షన్ లకు10,ఇతర శాఖలకు సంబంధించినవి 10,డివిజనల్ స్థాయి లో భూ సమస్యలకు సంబంధించి 23 దరఖాస్తులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల అర్జీలను నేరుగా అదనపు కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా పరిశీలించి సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు.డివిజన్ స్థాయి లో అందిన భూ సమస్యల దరఖాస్తులను వెంటనే సంబంధిత మండల తాసిల్దార్ లకు ఆన్లైన్ లో ఫార్వర్డ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి వెంటనే కంప్యూటర్ ఆధారిత రశీదు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై దరఖాస్తులు అందించినవారు తమ సమస్య స్థితిగతులను కంప్యూటర్ రసీదు ద్వారా పరిశీలించుకోవచ్చు అని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మకల్ గ్రామ పాలేరు వాగు భూమిని దళితుల భూములను ఆక్రమన

-ఇరిగేషన్ వారు బాండ్రీస్ చూపించాలని సీజ్ చేసిన భూమి కి రెవెన్యూ వారు క్లీన్ షిప్
-భూములను ఎలాంటి ఎంక్వయిరీ లేకుండా బడా బాబులకు అప్పగిస్తున్న రెవెన్యూ అధికారులు



మాడుగులపల్లి//నల్గొండ//మే 4:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామ శివారా కాల్వలపాలెం స్టేజి వద్ద ఉన్నటువంటి బొమ్మకల్ గ్రామానికి చెందిన సత్యనారాయణ రావు, మురళీధర్ రావు, అనే వారి యొక్క భూమిని మిర్యాలగూడ పట్టణానికి చెందిన వ్యక్తి ఆ యొక్క భూమిని విక్రయించడం జరిగింది. ఆ యొక్క భూమి పాలేరు వాగు పక్కన ఉండటంతో, ఆ భూమి వెనుక భాగంలో దళితులకు ఇచ్చినటువంటి ప్రభుత్వ భూములు ఉండడంతో, బాండ్రీస్ హద్దులు చూపించాలని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఆ యొక్క భూమిని సీజ్ చేయగా రెవిన్యూ అధికారులు ఆ యొక్క భూమికి క్లీన్ ఇచ్చేసారు. ఆ యొక్క భూమికి ఎలాంటి హద్దులు చూపించకుండా తన ఇష్టాన్ని రీతిగా మట్టి కుప్పలు పోసి ఉండటంతో గత మూడు సంవత్సరాల క్రితం ఆ యొక్క భూమిని ఇరిగేషన్ ఏఈ సాయి రెడ్డి సిజ్ చేయడం జరిగింది. ఈ యొక్క భూమిలో ఎలాంటి పైరు పంటలు వెయ్యకూడదు అని హుకుం జారి చేశారు. అప్పటి నుండి ఆ యొక్క భూమిలో ఎలాంటి పంట వేయకుండా ఆపేశారు. మూడు సంవత్సరాల నుండి అక్కడ మట్టి కుప్పలు అలాగే ఉండటం జరిగింది. గత వారం రోజుల క్రితం నుండి ఎవరికి తెలియకుండా రెవిన్యూ అధికారులు చొరవతో మట్టి కుప్పలు మొత్తం క్లీన్ చేసి ఆ యొక్క భూమిలో జేసీబీ, ట్రాక్టర్ల సహాయంతో మట్టి కుప్పలో సదువు చేస్తూ మరియు వేరే దగ్గర నుండి ఇంకా మట్టి తెచ్చి పోపించడం జరిగింది. ఎమ్మార్వో ఆఫీస్ లో ఉన్నటువంటి సర్వేర్ వచ్చి ఇరిగేషన్ వారికి ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా ఆ యొక్క భూమికి బాండ్రీస్ చేశాము అని చెప్పడం జరిగింది. ఆ యొక్క బాండీస్ చేసిన మ్యాపును ఇవ్వమని అడగగా అది ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. రెవిన్యూ అధికారులు గ్రామాలలో భూములను వారికి ఇష్టను రీతిగా నచ్చిన విధంగా కొలిచి ప్రభుత్వ భూములను చూడకుండా వారు బడా బాబులకు అప్పగిస్తున్నారు అన్ని గ్రామ ప్రజలు వాపోతున్నారు. కరెక్ట్ గా ఉన్న భూములను కొలవాలని రైతులు రెవిన్యూ ఆఫీసులో స్లాట్ బుక్ చేస్తే ప్రభుత్వ సర్వేరు ఆ భూముల వంక కూడా చూడకుండా ఉంటున్నారు. అలాంటిది ఆ యొక్క భూమి వ్యాపారితో కుమ్మక్కై ఆ పాలేరు వాగు బాండ్రి ఇవ్వకుండా ప్రభుత్వ వెనక ఉన్న దళితుల భూములు చూపించకుండా ఇష్టాన్ని రీతిగా మట్టి పోసి సదును చేయించడం జరిగింది. కావున ఆ యొక్క భూమిని మొత్తం పూర్తిగా సర్వే చేసి పాలేరు వాగు బాండ్రి వరకు ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా దళితులకు ఇచ్చిన భూములను దళితులకు అప్పగించాలని ఆ యొక్క భూమిలో ఎలాంటి పనులు జరగకుండా నిలిపివేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# అకాల వర్షాలు -- ఈదురు గాలుల బీభత్సం

**-వడగళ్ల వానతో పంటలకు నష్ట పరిహారం చెల్లించాలి**
**-పిడుగుపాటుకు రైతు మృతి, కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి**
**-సీపీఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ నాయకుడు కామ్రేడ్ జోగా రణధీర్ డిమాండ్**

గూడూరు మండల ప్రతినిధి మే 04. (తెలంగాణ పత్రిక)

మహబూబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహబూబాద్ జిల్లాల్లో పలు ప్రాంతాలలో ఈదురుగాలుల తో కూడిన భారీ వర్షం కురిసింది. గత కొన్ని రోజులు గా తీవ్రఎండలు, ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వర్షం కొంత ఉపశమనాన్ని కలిగించినప్పటికీ, ఈదురు గాలుల బీభత్సం వల్ల పలు ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ నాయకుడు జోగా రణధీర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో అనేక చోట్ల ఐకేపీ కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసి ముద్దయిందనీ, పంటకు గిట్టుబాటు ధరను చెల్లించాలని ఆయన అన్నారు.

ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వాన తీవ్ర బీభత్సం సృష్టించించిన ఉమ్మడి వరంగల్, సూర్యపేట, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సిద్దిపేట జిల్లాల్లో ఒక్కసారిగా వాతావరణం ఉధృతంగా మారి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసిందనీ, చేతికొచ్చిన



పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సూదనపల్లి గ్రామం లోని ఐకెపి కేంద్రంలో పిడుగు పాటుకు ఓ రైతు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుందనీ, ఈ ఘటన స్థానికంగా కుటుంబానికి తీవ్ర నష్టం వాటిల్లిందని, మృతి చెందిన రైతు కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని జోగా రణధీర్ డిమాండ్ చేశారు. ఈ వర్షాల నేపథ్యంలో ప్రజల, రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ... ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని, తడిసిన పంటను కొనుగోలు చేయాలని, అన్నివిధాలుగా సదుపాయాలు కల్పించాలని, సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకుడు జోగ రణధీర్ డిమాండ్ చేశారు.

# రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డులను అందజేత





**-వ్యవసాయ అధికారిని కవిత**

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 04 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా రైతు వారోత్సవాలను సోమవారం ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండల కేంద్రాల్లోని రైతు వేదికలో వ్యవసాయ అధికారి కవిత, ఝాన్సీ అధ్యక్షతన నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి నివేదిక లో బాగా వ్యవసాయ శాఖకు సంబంధించిన రోజుగా పరిగణిస్తూ ఈ రోజున రైతు వేదిక స్థాయిలో మాసాయిపేట్ వెల్దుర్తి రైతుల భూసార పరీక్ష ఫలితాలు వెల్లడించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి స్థానిక సర్పంచి కృష్ణారెడ్డి హాజరయ్యారు. రైతులు భూసార పరీక్ష ఫలితాల కార్డులను నరసాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సర్పంచ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా రసాయన ఎరువులు పచ్చి రొట్టె ఎరువులు వాడాలని సూచించారు. పప్పు దినుసుల పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందాలని సూచించారు. వర్షాకాలంలో సన్న రకం వరి విత్తనాలు ఎంపిక చేసుకొని సాగు చేసి బోనస్ పొందాలని సూచించారు. భూసార పరీక్షలు ఎలా చేసుకోవాలి నేలల ఆరోగ్యం వాటి ప్రాముఖ్యత భూసార పరీక్షల్లో ఆధారంగా తగిన మోతాదుల్లో ఎరువుల యజమాన్యం సేంద్రియ వ్యవసాయం పంట మార్పిడి పద్ధతులను ఎలా పాటించాలో తెలియజేస్తూ సేంద్రీయ పద్ధతుల్లో జీవన ఎరువులను ఉపయోగించి విత్తన శుద్ధి ప్రక్రియను పద్ధతిని ప్రత్యక్ష ప్రదర్శన చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు భూసార పరీక్షలు చేసి చూపించారు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్ తోట నరసింహులు రజిత మజీద్ రైతులు పాల్గొన్నారు.

# పేదవాడి కళల సహకారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**-ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలను నెరవేర్చుతున్నాం**
**-లింగన్నపేటలో ఇందిరమ్మ గృహప్రవేశాలు**
**-హాజరైన సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 4

పేద ప్రజల కలల సహకారం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ఇచ్చిన ఆరు గ్యారెంటీలనుఅమలు చేస్తున్నామని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు సోమవారం రోజున లింగన్నపేటలోని ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలను ప్రారంభించిన అనంతరం విలేకరులతో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ది దుష్ట దుహంకార అవినీతి పరిపాలన అన్నారు, తెలంగాణ రాష్ట్రాన్ని లక్షల కోట్ల రూపాయల అప్పులోకినెట్టిన ఘనత కేసిఆర్ కు బి ఆర్ఎస్ కు దక్కుతుందని కేకే మహేందర్ రెడ్డి అన్నారు,రెండున్నర సంవత్సరాల క్రితం ఏదైతే అసెంబ్లీ ఎలక్షన్లు జరిగినాయో ఆ ఎలక్షన్లలో తొమ్మిదిన్నర సంవత్సరాల బి ఆర్ఎస్ యొక్క దుష్టదృహంకార అవినీతి పరిపాలనను అంతమొందించి ఎనుముల రేవంత్ రెడ్డి యొక్క ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు అధికారం కట్టబెట్టారని అన్నారు, ఈ రాష్ట్రంలో గాని దేశంలో గాని పేద,రైతుల, నిరుద్యోగుల, విద్యార్థుల, ఉద్యోగుల కలల సహకారం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి



కాంగ్రెస్ పార్టీ అనేకమైన పథకాలకు శ్రీకారం చుట్టిందని కేకే మహేందర్ రెడ్డి అన్నారు, ఈ దేశంలో బ్యాంకుల జాతీయకరణ నుంచి మొదలుకుంటే ఇవాళ ఇందిరమ్మ ఇల్లు ,ఉపాధి హామీ పథకం కూడా కాంగ్రెస్ పార్టీ తోనే సహకారం అయిందని గత టిఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ ప్రజలు అనేకమైన ఆశలు పెట్టుకుంటే ఆశలన్నీ కూడా అడియాశలు చేశారని కానీ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల మన్నన పొందుతూ ముందుకెళుతున్నారు , పేదవాడికి ధనవంతుడికి తేడా లేకుండా సన్న బియ్యం తీసుకొచ్చిన చరిత్ర రేవంత్ రెడ్డి దన్నారు, విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తూ విద్యకు అత్యంత ప్రాధాన్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తున్నారని కేకే మహేందర్ రెడ్డి అన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయలక్ష్మి తిరుపతి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు,సర్పంచ్ ఎల్లయ్య ఉపసర్పంచ్ నరసింహులు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగి స్వామి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు గుర్రం రాజు గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు తాజ్, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

# బీబీపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పాతరాజు నియామకం”

కామారెడ్డి, మే 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బిపి పేట మండలం జనగామ గ్రామానికి చెందినపాత రాజుకి బీబీపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నియమించారు .దానికి కృతజ్ఞత తెలుపుతూ ఈరోజు హైదరాబాదులోని శ్రీ షబ్బీర్ అలీ నివాసంలో శాలువా , పుష్పగుచ్ఛంతో కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమానికి పిసిసి ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు సుతారి రమేష్, డీసీఎంఎస్మాజీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీజిల్లా కార్యదర్శి భూమా గౌడ్, బాసెట్టి నాగేశ్వర్, అరుణ్ శర్మ, శ్రవణ్ కుమార్, బీబీపేట ఉప సర్పంచ్ ప్రశాంత్, పందిరి మధు, నాగరాజు గౌడ్, రాకేష్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను, ఇల్లు దెబ్బతిన్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

**-బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**

మిర్యాలగూడ ప్రతినిధి//మే 4:(తెలంగాణ పత్రిక):-



నిన్న కురిసిన అకాల వర్షాలు మరియు బలమైన ఈదురు గాలుల వల్ల పంట నష్టపోయిన రైతులను ఇండ్లు దెబ్బతిన్న ప్రజలను వెంటనే ఆదుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈదురు గాలుల ప్రభావంతో నిమ్మకాయలు, మామిడికాయలు భారీగా నేలరాలాయని తెలిపారు. అలాగే బలమైన గాలుల వల్ల ఇళ్ల పైకప్పుల రేకులు ఎగిరిపోయి, ఇంట్లో ఉన్న సామగ్రి పూర్తిగా తడిసిపోయిందన్నారు. దీంతో నిరుపేద కుటుంబాలు నిలువ నీడ లేక వీధిన పడిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యంతో రైతులు, ఇంటి యజమానులు సర్వం కోల్పోయారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. అకాల వర్షాల కారణంగా వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయిందని, ఐకెపి కేంద్రాల నిర్వహణలో జరిగిన జాప్యం కూడా దీనికి కారణమని పేర్కొన్నారు. తడిసిన ధాన్యంపై ఎలాంటి అభ్యంతరాలు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సిపివోలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించడం సమంజసం కాదు

**-స్వాన్ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యం**



కామారెడ్డి ,మే 4 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సీపీవోలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించడం సమంజసం కాదని స్వాన్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పీబీ సత్యం అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలలకు సీపీవోలను నియమించడానికి ప్రభుత్వం ముందుకు రావడం సంతోషకరమన్నారు. అయితే ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ సబ్జెక్టులు బోధిస్తున్న ఉపాధ్యాయులలో ఒకరిని ఎంపిక చేసుకుని వారికి న్యాయసేవ సంస్థ ద్వారా చట్టాలపై శిక్షణనిచ్చి రాష్ట్రంలోని 5,711 పాఠశాలల్లో సీపీవోలుగా నియమించడం ఎంతవరకు సమంజసమో అర్థం కావడం లేదన్నారు. ఇలా నియమించడం వల్ల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎప్పుడు పాఠాలు బోధిస్తారు..? సీపీవోలుగా బాధ్యతలు ఎప్పుడు నిర్వర్తిస్తారని ప్రశ్నించారు. ఉపాధ్యాయులపై పనిభారంతో పాటు తీవ్రమైన ఒత్తిడి పడుతుందన్నారు. దీనివల్ల విద్యార్థులకు న్యాయం జరగదన్నారు. సోషల్ వర్క్ పూర్తిచేసిన అభ్యర్థులను శాశ్వత ప్రాతిపదికన సీపీవోలుగా నియమించాలని ప్రభుత్వాన్ని, విద్యాశాఖ అధికారులను కోరారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా స్వాన్ ఇండియా అధికార ప్రతినిధులు శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.

## బాధితులను ఆదుకుంటాం

**-పిసిసి కార్యదర్శి గడ్డంచంద్రశేఖర్ రెడ్డి**

కామారెడ్డి, మే 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పాత బస్టాండ్ వద్ద అగ్నిప్రమాదంలో కాలిపోయిన దుకాణాలను టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. బాధితులతో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాద బాధితులకు పీసీసీ కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సోమవారంఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూజరిగిన ఘటన చాలా బాధాకరమని, ప్రమాదంలో దాదాపు రూ.కోటి నష్టం జరిగిందన్నారు. వెంటనే జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాంగం, ఆర్డీవో, రెవెన్యూ అధికారులు జరిగిన ప్రమాదంపై ఆరా తీయాలని కోరారు. అలాగే కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి సైతం బాధితులను పరామర్శించిన విషయం తెలిసిందే. వీలైనంత త్వరగా బాధితులను ఆదుకోవాలని అధికారులకు సూచించారు. ఘటన జరగడానికి షార్ట్ సర్క్యూటే కారణమా.. ఇంకా ఏవైనా కారణాలున్నాయా అనే కోణంలో విచారణ చేపట్టాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి జూలూరి సుధాకర్, మాజీ కౌన్సిలర్లు చాట్ల వంశీ, సలీం, జమీల్, రంగ రమేష్, గంగుల్ రెడ్డి, రాజశేఖర్, నిరంజన్, కోటి, శశి, రాహుల్ ఉన్నారు.

# బిజెపితోనే భారత్ భవిష్యత్తు

**-మూడు రాష్ట్రాలల్లో ఎగిరిన కాషాయం జెండా**

**-బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 4



మూడు రాష్ట్రాల్లో జెండా ఎగురవేసిన భారతీయ జనతా పార్టీకి ఇది సాధారణ విజయం కాదు... ప్రజల విశ్వాసానికి ప్రతీక ప్రజల ఆశీస్సులతో, అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన నరేంద్ర మోడీ నాయకత్వానికి ఇది ఘనమైన గుర్తింపు. ఇది గెలుపు మాత్రమే కాదు -- ఇది అభివృద్ధి పై ప్రజల తీర్పు, ఇది దేశభక్తి పై ప్రజల నమ్మకం! ఈ గెలుపు ప్రతి కార్యకర్త శ్రమకు ఫలితం, ప్రతి ఓటు వెనుక ఉన్న విశ్వాసానికి గౌరవం! రానున్న రోజులలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఆశ భావాన్ని వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో రైతుల అష్ట కష్టాలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం! ధాన్యం కొనుగోలు పేరుతో రైతులను మోసం చేస్తూ, రైతుల కష్టాలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు ఎక్కువ -- పనులు శూన్యం! ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రైతులు సరైన గుణపాఠం చెప్పే సమయం త్వరలోనే ఆసన్నమైతది. రైతు వ్యతిరేక విధానాలు ఇక చాలు! కాంగ్రెస్ వైఫల్యాలకు ముగింపు పలకాలి ఇక దేశవ్యాప్తంగా ఇదే జోష్, ఇదే స్ఫూర్తి భారత్‌లో భవిష్యత్తు మళ్లీ బిజెపి దే అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ సర్పంచ్ లు పొన్నాల మహేష్ బండ సుకన్య దేవయ్య సీనియర్ నాయకులు రాజు గౌడ్ డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ శ్రీనివాస్ రవీందర్ కృష్ణ కాంత్ యాదవ్ శ్రీనివాస్ దేవేందర్ యాదవ్ చంద్రం యాదవ్ రమేష్ పుల్యా నాయక్ దేవా గౌడ్ మహేష్ యాదవ్ దేవరాజు నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 8న సంగారెడ్డిలో జాబ్ మేళా

**- సిద్దిపేట జిల్లాలోని యువత సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ కె.హైమవతి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 04 (తెలంగాణ పత్రిక):






ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 8న సంగారెడ్డి పట్టణంలో ఉమ్మడి మెదక్ జిల్లాలోని నిరుద్యోగ యువకుల కోసం నిర్వహించనున్న జాబ్ మేళాలలో సిద్దిపేట జిల్లాలోని యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగాలకు సాధించాలని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జాబ్ మేళా పోస్టర్లను సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనల 8న ఉదయం 8 గంటల నుండి సంగారెడ్డి పట్టణంలోని తార డిగ్రీ కాలేజీలో ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించిన యువతకు జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ జాబ్ మేళాలో 250 పైగా వివిధ రంగాలలో గల ప్రైవేట్ కంపెనీలు పాల్గొని తమ కంపెనీలకు/సంస్థలకు అవసరమైన వారిని వారి విద్యా అర్హతల ఆధారంగా ఎంపిక చేసుకుంటారని అన్నారు. మినిమం 10వ తరగతి పాసైన వారి నుండి ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ వీటితో పాటు ఇతర అన్ని రకాల అర్హతలు గల వారు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ అవకాశాన్ని పొందాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ మరియు యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీ సిఇఓ రమేష్, డీపీఆర్ఓ రవికుమార్, సిపిఓ దశరథ్, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ కార్యక్రమాలు : ఎమ్మెల్యే పాయం

**-ఏడూళ్ళ బయ్యారంలో నూతన బస్సు సర్వీసు ప్రారంభశీ.**

తెలంగాణ పత్రిక, పినపాక ప్రతినిధి, మే 4.



గ్రామాల అభివృద్ధికి రవాణా సౌకర్యం అతి ముఖ్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో బయ్యారం, పాతరెడ్డిపాలెం, వెంకట్రావుపేట, చింతల బయ్యారం, జగ్గారం గ్రామాల ప్రజల రవాణా సౌకర్యార్థం నూతన బస్సు సర్వీసును పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రవాణా సౌకర్యాలు కీలకమని, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు సులభంగా ప్రయాణించేందుకు ఈ బస్సు సర్వీసు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలకుఅనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం శ్యాంసుందర్ , ఆర్టీసీ సిబ్బంది, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐ డి ఓ సి నందు మెడికల్ ఆఫీసర్ల సమీక్ష సమావేశం





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 4

సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారామ్ రాథోడ్ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి జిల్లా కార్యాలయం నందు జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో అమలవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష చేపట్టబడింది. వేసవికాలం దృష్ట్యా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ప్రతి ఆరోగ్య కేంద్రాలలో, ఆరోగ్య కార్యకర్త,ఆశ ల వద్ద గ్రామపంచాయతీలలో, అంగన్వాడి కేంద్రాలలో, చలివేంద్రాలలో, జనాలు రద్దీగా ఉన్న ప్రాంతాలలో కచ్చితంగా ఏర్పాటు చేయవలెనని వడదెబ్బకు సంబంధించిన వివరాలను కూడా ఎప్పటికప్పుడు నివేదికను జిల్లాకు సమర్పించవలసినదిగా సూచించడం జరిగింది. గర్భిణీ స్త్రీల నమోదు జిల్లాలో 100% చేయాలని, వ్యాధి నిరోధక టీకాలను కూడా 100% లక్ష్యాన్ని సాధించాలని అదేవిధంగా అసంక్రమిత వ్యాధులు అయిన బీపీ షుగర్ థైరాయిడ్ క్యాన్సర్ గుర్తింపు కొరకు గ్రామాలలో స్క్రీనింగ్ కచ్చితంగా 100% పూర్తి చేయాలని వాటి నివేదికను ఎప్పటికప్పుడు జిల్లాకు సమర్పించవలనని , మలేరియా కేసులు పెరగకుండా ఇప్పటినుంచి జాగ్రత్తలు తీసుకోవాలని, ఫ్రైడే ఫ్రైడే పాటించాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించడం జరిగినది. .టీబీకేసు లను గ్రామాలలో గుర్తించి వారికి తెమడ పరీక్షలు చేయించి, వారికి చికిత్సను అందజేయాలని సూచించడం జరిగినది. ఇప్పటివరకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో 98% లక్ష్యాన్ని సాధించినట్లు తెలియజేయగా, మిగిలిన 2% లక్ష్యాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేసి 100% సాధించవలసిందిగా వైద్యాధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ భద్రాచలం ,డాక్టర్ సాయి కళ్యాణ్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ కొత్తగూడెం, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ప్రసాద్, డా. ప్రతాప్, డా. హరీష్, డా. రాకేష్, డా. రాందాస్, డా. దినేష్ తదితర వైద్యాధికారులు ఎన్‌హెచ్ఎం సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల పొలాల్లో భూసార పరీక్షలు తప్పనిసరి





**-జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోనీ**

దేవరుప్పుల, మే 4 (తెలంగాణ పత్రిక):



రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరని, దీనివల్ల పోషకాలలోపాలను గుర్తించి తద్వారా సమగ్ర పోషక యాజమాన్యాన్ని పాటించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు వారోత్సవాలు నిర్వహించగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం నానో ఎరువులు, మట్టి నమూనా పరీక్షలు, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సమావేశం జరుగగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రెవెన్యూ గ్రామానికి ఒక సాయిల్ వాలెంటర్ ను నియమించిందని, రైతులంతా భూసార పరీక్షలు చేయించుకుని రిపోర్టు ఆధారంగా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ, జీవన ఎరువుల వైపు రైతులు దృష్టి సారించాలన్నారు. దీనివల్ల రైతులకు పెట్టుబడి తగ్గి దిగుబడి పెరగడంతో లాభదాయకంగా ఉంటుందన్నారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియాలో ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు. నానో యూరియా వాడటం వల్ల నేరుగా పత్రాలపై పడి పత్ర రంధ్రాల ద్వారా అమోనికల్ నైట్రేట్ రూపం నుంచి నైట్రేట్ రూపంలోకి మారుతుందన్నారు. నానో యూరియా వాడటం వల్ల వాతావరణానికి హానికరం కాదని వివరించారు. కార్యక్రమంలో డిడిఏ స్పెషల్ ఆఫీసర్ అనిత, టెక్నికల్ ఏవో నిర్మల, మండల వ్యవసాయ అధికారి దివ్య, ఏ ఈ ఓ సాగర్, ఇతర గ్రామాల ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తాలు పేరుతో.. రైతుకు టోకరా వేస్తున్న మిల్లర్లు.. బస్తాకు కేజీన్నర వడ్లు స్వాహా







**-రైతు కాంటా వేసేది 42.200..కిలోలు,రైతుకు చెల్లించేది 40 కిలోలకు మాత్రమే..**

**-లారీలు లేక ట్రాక్టర్లలో రవాణాకు బస్తాకు రూ 20 చొప్పున వసూల్...**

వీణవంక ప్రతినిధి, మే 4 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిబంధన తుంగలోతొక్కి కొనుగోలు కేంద్రాలలో కొనుగోలుదారులు, మిల్లర్లు, అధికారులు ఒకటై మాయాజాలం సృష్టిస్తున్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలలో 42 కిలోల 200 గ్రాముల వర్ధాన్యాన్ని తూకం వేసి, రైతుకు 40 కిలోల వడ్లకు మాత్రమే రూపాయలను చెల్లిస్తున్నారు. ఇందులో సంచి బరువు 500 గ్రాములు, తాలు 500 గ్రాములు, తరుగు 200 గ్రాములు తీసివేసిన 41 కిలోల వరి ధాన్యం ఒక బస్తాలో మిల్లుకు చేరుతుంది. కానీ, తరుగు పేరుతో, తాలు పేరుతో బస్తాకు కేజీ ధాన్యాన్ని మిల్లర్లు, కమిటీ సభ్యులు, అధికారులు కుమ్మక్కై రైతులను దోచుకోవడం పరిపాటిగా మారిపోయింది. ఖరీఫ్ లో అధిక వర్షాల వల్ల ధాన్యం రంగు మారడం వల్ల మిల్లర్లు నష్టపోవడం జరుగుతుందని, రైతులు 42 కిలోలు కాంట వేయడం జరిగిందని, కానీ, రబీ సీజన్లో ఇంతవరకు వర్షా ప్రభావం వరి ధాన్యం పడలేదని, మిల్లర్లు కావాలని 42 కిలోల 200 గ్రాముల వరి ధాన్యాన్ని యేచ్చేదగా కొనుగోలు చేస్తూ, రైతులను అడ్డగోలుగా చూసుకుంటున్నారని, అంతేకాక గతంలో మిల్లుకు వడ్ల బస్తాలను రవాణా చేసేందుకు లారీలను ఉపయోగించే వారిని, కానీ, ఒకటి, రెండు లోడ్లకు మాత్రమే ఉపయోగించి, మిగతా చోట్లలో ట్రాక్టర్లను వాడుకోవాలని సూచించగా, రైతులు చేసేదేమీ లేక అదనంగా ట్రాక్టర్ యజమానికి బస్తాకు 20 రూపాయలు చెల్లించి తమ ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితులు దాపరించాయని రైతు సోదరులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాలపై నిఘా నిర్వహించి, రైతుల ధాన్యాలను లారీలలో పంపించే విధంగా చర్యలు చేపట్టి,41 కేజీలు తూకం చేసే విధంగా మిల్లర్లకు సూచనలు చేసి, కొనుగోలు కమిటీ సభ్యులకు అధికారులను సమయత్వం చేసి రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. వీణవంక కొనుగోలు కేంద్రం ప్రారంభించేటప్పుడు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తాలు పేరుతో రైతులను ముంచోద్దని సూచించిన, పట్టించుకోవడంలేదని రైతు సోదరులు వాపోయారు.ఇట్టి విషయంపై వీణవంక ఏపిఎం సుధాకర్ ను వివరణ కోరగా.. 40 కేజీల వరి ధాన్యానికి బదులుగా,42.200 కేజీల ధాన్యాన్ని తూకం వేస్తున్నారని అడుగగా, మిల్లర్లు గడ్డి,తాలు వస్తుందని బస్తా 42.200 కిలోలు కాంట వేయడం జరుగుతుందని,ఇదే విషయం జిల్లా అధికారులకు తెలియడం జరిగిందన్నారు. రైతుల ఇష్టం మేరకే తూకం వేయాలని, అధికారులు సూచనలు చేశారన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా యాసంగి వారి ధాన్యము కొనుగోలు చేపట్టాలి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 04




రైతులకు ఎలాంటి ఇబ్బందులు యాసంగి వరి ధాన్యము కొనుగోలు చేయాలనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తశ్రీ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట సచివారయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రబాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దుద్దిలా శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్, రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టిఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషన్ ఇలంబర్తి తో కలిసి రాష్ట పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి విడియో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్టంలో అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పలిన్ కవర్లు, అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తున్నందున రైతులు తమ ధాన్యం కుప్పలను ఎత్తు ప్రాంతంలో ఉంచుకోవాలన్నారు. గాలులకు టార్పాలిన్ కవర్లు ఎగిరి పోతున్నాయని రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు తెలియ జేయలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగు నీరు, షామియానా, ఓ ఆర్ ఎస్, ప్యాకెట్లు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మైచర్ యంత్రాలు ఆటో మేటిక్ ప్యాడి క్లెనర్ లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు పంపించాలన్నారు. ఎక్కడ కుడా జాప్యం, చేయకుడదన్నారు. హమిలిలు, వాహనాల కొరత రాకుండా సర్దుబాటు చేసుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలకు గ్రామ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు పర్య వేక్షించాలన్నారు. మే నెల చివరి కల్లా 80% ధాన్యము కొనుగోళ్ళు పూర్తి చేయాలన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని విడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కొనుగోలు కేంద్రంలో మైచర్ యంత్రం, ఆటో మేటిక్ ప్యాడి క్లేనర్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 100 చొప్పున టార్పలిన్ కవరు అందించాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హమాలీల కొరత, వాహనాల కొరత లేకుండా స్థానికంగా వున్నా హమాలిలను ,వాహానాలను సర్దు బాటు చేసుకోవాలన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చర్యలు తిసుకుంటామన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఎక్కడ కుడా జాప్యం జరుగకూడదన్నారు. సమన్వయంతో పని చేసి యాసంగి వరి ధాన్యం కొనుగోలు పూర్తీ చేయాలన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం వహించాకుదన్నారు. ఈ విడియో కాన్ఫరెన్స్ లో రవాణశాఖ మార్కెటింగ్ శాఖ , పౌర సరఫరాల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు 25లక్షల నగదు ప్రోత్సాహకం అందజేత...ఎమ్మెల్యే బిఎల్ఆర్





-పదవ తరగతి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//మే 4:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ వారి ఉన్నత చదువులకు అండగా నిలుస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పునరుద్ఘాటించారు. ఈరోజు ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఘనంగా సన్మానం చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన 66మంది విద్యార్థులను ఎంపిక చేసి సత్కరించారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మొత్తం రూ. 25లక్షల నగదు ప్రోత్సాహకాన్ని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, ఆయనతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈఓ శరత్ కుమార్, డిఎస్పీ రాజశేఖర్ రాజు, డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాస్ నేత, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, ముఖ్య నాయకులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల అభివృద్ధికి ఇలాంటి ప్రోత్సాహకాలు ఎంతో అవసరమని అతిథులు కొనియాడారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సమాజానికి దిశానిర్దేశం చేసిన గొప్ప వ్యక్తుల స్ఫూర్తి నేటి యువతకు అందాలనే ఉద్దేశంతో ఈ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా, బిఎల్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి తాపాన్ని తట్టుకునేలా ఏర్పాటు చేసిన ఉచిత పెరుగన్నంను ముఖ్య అతిథులతో కలిసి పంపిణీ చేశారు. పేద ప్రజల ఆకలి తీర్చడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ?ఈ కార్యక్రమాలతో మిర్యాలగూడ నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. తమ పిల్లల చదువుకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కొండంత అండ





-సొంతంగా 5 లక్షలు......
-ఇందిరమ్మ ఇల్లు మంజూరు........
-ఆర్టీసీలో ఒక ఉద్యోగం.........
-ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేసిన.........
-మున్సిపల్ కమిషనర్ భాస్కర్.......
-దొంతి అజయ్ రెడ్డి.........

నర్సంపేట మే 04 తెలంగాణ పత్రిక

ఇటీవల ఆర్టీసీ సమ్మె సమయంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి సోమవారం రోజు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యే తరపున వారి సోదరుడు అజయ్ రెడ్డి వారి కుటుంబానికి నేడు సంబంధిత నగదును అందించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ భాస్కర్ ,రాష్ట్ర యువ నాయకులు పడిదల నవీన్ రావు,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ వీణ విజేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, నల్లబెల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్,నర్సంపేట మండల ఉపాధ్యక్షులు గజ్జిరాజు, మధు, రాజు,నల్లబెల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, పట్టణ నాయకులు మండల నాయకులు రాము,గాని శ్రీనివాస్,గిరిగాని రమేష్, జిజ్జుల కార్తీక్,ఆర్టీసీ ఉద్యోగులు రూపిక సుమన్,కే రంగయ్య,మోహన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన అమూల్యకు ఉపాధ్యాయుల సన్మానం

- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా గురుకుల పాఠశాలల విద్యార్థులు.
- ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో అత్యుత్తమ ప్రతిభను చాటిన అమూల్య.



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మే 4.

గత కొద్ది రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 544 మార్కులు సాధించిన పాల్వంచ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని అమూల్యకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పదవతరగతి ఫలితాల్లో టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ (జి )సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు )లో పదవ తరగతి చదివిన గుమాసు అమూల్యని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మైథిలి మాట్లాడుతూ అమూల్య కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని, ఆమె సాధించిన విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతో దోహద పడిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ అమూల్య ఎప్పటికప్పుడు చదువుపై దృష్టి సారించి క్రమశిక్షణతో ముందుకు సాగిందని, ఏకాగ్రత, నిరంతర సాధన, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో సాధ్యమైందని, ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మైథిలి,ఉపాధ్యాయులు, శోభ , కవిత , మేరీ , మంగ ,ప్రీతి, పాఠశాల సిబ్బంది, తోటి విద్యార్థులు పాల్గొని అమూల్యను అభినందించారు. ఆమెకు శాలువా కప్పి, స్మారక చిహ్నం అందజేసి సన్మానించారు.

## టీఎస్ బహుజన బీడీ టేక్ దర్ సంగం అధ్యక్షులు కుషన్ శేఖర్ కార్యదర్శిగా రామచంద్రం ఎన్నిక

కామారెడ్డి ,మే 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





తెలంగాణ బహుజన బీడీ కార్మిక సంఘం టేకదార్ యూనియన్ జిల్లా శాఖ అధ్యక్షునిగా పాల్వంచ చెందిన కూశని శేఖర్ నియామకం కాగా ప్రధాన కార్యదర్శిగా యాడారం కు చెందిన శివరాత్రి రామచంద్రం నియామకం అయినట్లు బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిద్ధ రాములు సోమవారం ప్రకటించారు. తమపై నమ్మకంతో జిల్లా స్థాయి పదవులు బాధ్యతలు అప్పజెప్పినందుకు తెగదారుల సమస్యల కోసం ఎమ్మెల్యేల పోరాటానికి ముందు ఉంటామని వారు పేర్కొన్నారు.

## కలకలం రేపిన గోమాతల అక్రమ రవాణా

-ప్రాణాలకు తెగించి గోమాతల అక్రమ రావాణను అడ్డుకున్న యువత



కొత్తగూడ మండల ప్రతినిధి:- మే 04. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో గోమాతల అక్రమ రవాణా కలకలం రేపింది. చీకటి మాటున సాగుతున్న మూగజీవాల మారణహోమాన్ని స్థానిక యువత ప్రాణాలకు తెగించి అడ్డుకున్నారు. పొగులపల్లి గ్రామ శివారులలో తెల్లవారుజామున గోవులను కబేళాకు తరలిస్తున్న వాహనాన్ని గమనించిన యువకులు, సినిమా ఫక్కీలో వెంబడించి పట్టుకున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, మండల అధ్యక్షుడు యాదగిరి మురళి తమ బృందంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. గోవుల దీనస్థితిని చూసి వారు తీవ్రంగా చలించిపోవడమే కాకుండా, అక్రమార్కుల తీరుపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా బోడ నవీన్ నాయక్ మాట్లాడుతూ.. “గోమాత రక్తాన్ని వ్యాపారంగా మార్చుకున్న నీచమైన ముఠాపై పోలీసులు తక్షణమే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని, హిందూ సమాజం నిద్రిస్తుందని భావించవద్దని, మా ఆరాధ్య దైవం జోలికొస్తే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని, నిందితులను కఠినంగా శిక్షించే వరకు బీజేపీ విశ్రమించదు” అని హెచ్చరించారు. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ రవాణాకు సహకరించిన వారిపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ వాసం సారయ్య, బీజేపీ జిల్లా నాయకుడు గుగులోత్ స్వామి నాయక్, బీజేపీ మండల నాయకులు మామిడి యాకయ్య, భూక్య నంద, ధర్మజాగారణ కార్యకర్త ఉపేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం చారిత్రాత్మకం

ఆత్మకూరు: మే 04, (తెలంగాణ పత్రిక):

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ గెలుపు ప్రజల ఆకాంక్షలకు ప్రతిఫలమని బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు ఇర్సద్ల సదానందం తెలిపారు. సీఎం మమతా బెనర్జీ పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిందని, హిందువుల ఐక్యతతో ఈ ఫలితం సాధ్యమైందన్నారు. బెంగాల్‌కు గొప్ప జాతీయ చరిత్ర ఉందని, శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాల దిశగా ఈ విజయం ఒక ముఖ్యమైన అడుగని పేర్కొన్నారు. బీజేపీ మాత్రమే హిందువుల ప్రయోజనాలను కాపాడగలదనే నమ్మకంతో ప్రజలు తీర్పు ఇచ్చారని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది కేవలం రాజకీయ విజయం కాకుండా భావోద్వేగ క్షణమని, మార్పు కోసం ప్రజలు ఇచ్చిన తీర్పుగా చూడాలని అన్నారు.

## ఇందిరమ్మ ఇల్లుని ప్రారంభించిన పాపన్నపేట సర్పంచ్



పాపన్నపేట, ప్రతినిధి మే 04:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన పాపన్నపేటలో ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ మండల కేంద్రానికి చెందిన అర్చకట్ల రమేష్ ఇందిరమ్మ ఇల్లుని మండల అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ సతీష్ బాబు ఎంపీడీవో విష్ణువర్ధన్, హౌసింగ్ ఏఈ అరుణ్ ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ సారా శ్రీనివాస్ గౌడ్ పాపన్నపేట ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మూసేటి కిష్టయ్య కుర్తివాడ ప్రసాద్ గౌడ్ ప్రశాంత్ గౌడ్ పాపన్నపేట గ్రామ కార్యదర్శి నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి పశువుల కొట్టంలోకి దూసుకెళ్లిన కారు



కామారెడ్డి ,మే 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లారామారెడ్డి మండలం ఉప్పల్వాయి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గాంధారికి చెందిన అమ్మాయికి మాచారెడ్డి మండలం సోమార్ పేట గ్రామానికి చెందిన అబ్బాయితో సోమార్ పేటలో ఆదివారం వివాహం జరిగింది. వివాహ తంతు పూర్తి చేసుకున్న కుటుంబ సభ్యులు ఎనిమిది మంది ఓ కారులో రామారెడ్డి, ఉప్పల్వాయి మీదుగా ఆదివారం అర్ధరాత్రి తర్వాత గాంధారికి బయలుదేరారు. సోమవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో రామారెడ్డి మండలం ఉప్పల్వాయి గ్రామం వద్దకు చేరుకోగానే కారు అదుపుతప్పి కొట్టంలోకి దూసుకెళ్లింది. వేగంగా ఉన్న కారు కొట్టంలో ఉన్న బర్లను బలంగా ఢీకొనడంతో బోల్తాపడింది. ప్రమాదంలో మూడు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరొక గేదెకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే కారులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే కామారెడ్డి జీజీహెచ్కు ు తరలించారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విధులకు గైర్హాజరైన రికార్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

–జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి మే 04 ( తెలంగాణ పత్రిక )




పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ కె. చిరంజీవిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీ కె. చిరంజీవి విధులకు గైర్హాజరు కావడంతో పాటు, ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడం, వివరణ కోరుతూ జారీ చేసిన మెమోలను స్వీకరించకపోవడం గమనార్హమని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై కమాన్‌పూర్ తహసీల్దార్ నివేదిక అందడంతో, సంబంధిత ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా, శాఖాపరమైన విచారణ చేపట్టనున్న నేపథ్యంలో, ఎ.పి. సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనల ప్రకారం శ్రీ కె. చిరంజీవిని సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుండి అమల్లో ఉంటాయని, విచారణ పూర్తయ్యే వరకు కొనసాగుతాయని తెలిపారు. సస్పెన్షన్ కాలంలో సంబంధిత ఉద్యోగి ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్‌ను వీడరాదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# బీడీ యాజమాన్యం ,బీడీ టేకేదార్ల సంఘాలతో జరిపే చర్చలలో కేకదాంట్ల సమస్యలు పరిష్కరించాలి

–బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు

కామారెడ్డి, మే 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రం మున్నూరు కాపు కళ్యాణ మండపం లో తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్, బిఎల్ టీయూ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, బీడీ టేకేదార్ల జిల్లా సదస్సు సోమవారం జరిగింది, ఈ సదస్సు, బిఎల్ టీయూ కామారెడ్డి జిల్లా నాయకులు, నాగారపు యెల్లయ్య, అధ్యక్ష తన జరిగింది,ఈ సదస్సు కు ముఖ్య అతిథి లుగా బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు,యం, సుదర్శన్, తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్, రాష్ట్ర అధ్యక్షులు, యం,ఆంజనేయులు, సైయ్యద్, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, పాల్వంచ గ్రామ సర్పంచ్, బీడీ టేకేదార్, కే,శేఖర్ తదితరులు మాట్లాడుతూ. తెలంగాణ బీడీ యాజమాన్యం సంఘం కు,తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్, బిఎల్ టీయూ, ఆధ్వర్యంలో మార్చి 13,డిమాండ్ నోటీసు మొట్టమొదటి సారిగా మొదటి నోటీసు..ఇవ్వడం జరిగింది, దీనికి స్పందించిన బీడీ యాజమాన్యం, వారు రేపు అనగా ,మే,5,మంగళ వారం రోజున మద్యాహ్నం,2,గంటల కు కామారెడ్డి లో (పరినిక హోటల్) లో చర్చలు. నిర్వహిస్తున్నారు, ఈ చర్చలో బీడీ టేకేదార్లకు పెరుగుతున్న ధరలకును తట్టుకోవడం కోసం బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ టేకేదార్లకు ప్రతి రెండు సంవత్సరాల కు ఒక్కసారి బీడీ యాజమాన్యం టేకేదార్లకు కమిషన్ రెటు పేంచవల్సింది,కిందటి 2024,సంవత్సరం ఒప్పందం తేదీ–31-03-2026, నాటికి ముగుస్తుంది, అందుకాని,నూతన కమిషన్ రెటు ఒప్పందం, బీడీ కార్మికులకు వెయ్యి బీడిలకు ఇస్తున్న వేతనం లో ,20%పెంచి ఇవ్వాలని, బీడీ కార్మికులుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ ల్లో కరువు భత్యం, విడిఏ,పెరినట్లు,టేకేదార్లకు కమిషన్ రెటు పెంచి ఇవ్వాలని, బీడీ టేకేదార్లకు, పి,యప్,ఇ,యస్,ఐ, సౌకర్యం కల్పించాలని, నేల రోజు లకు సరిపోయే ఆకు ఇవ్వాలని, అకు మర్జిన్ 100,గ్రాము లకు పెంచాలని, లేబర్ లైసన్ ఖర్చులు బీడీ యాజమాన్యం బారించాలని,డిపాజిట్ బ్యాంకు లో టేకేదార్ పై పిక్స్ చేయాలని, గతంలో మా యూనియన్ లో చేసుకున్న ఒప్పందం ప్రకారం కొన్ని బీడీ యాజమాన్యం వారు, 3,రూ, ల,నుండి, 12,రూ,ల వరకు తక్కువ ఇస్తున్నారు, బకాయి లతో సహా ఇప్పించాలని, తదితర డిమాండ్ల తోకూడిన నోటీసు ఇవ్వడం జరిగింది, రేపు కామారెడ్డి లో బీడీ సేట్లతో జరిగే చర్చలుల్లో బీడీ టేకేదార్ల సమస్యలు ఎలాంటి కాలయపణ చేయకుండా పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమం లో,పాల్వంచ, ఎమ్మెస్లాంగర్, బీడీ టేకేదార్లు, పరిధి పేట దేశాయి టేకేదార్లు, మాచారెడ్డి వి ఎస్ఠాకూర్, టేకేదార్లు, కామారెడ్డి, శివాజీ, ఠాకూర్, వాణీ,సూపర్ టేకేదార్లు, కచపూర్, శివాజీ టేకేదార్లు, దోమకొండ దేశాయి,టేలిపోన్ బీడీ టేకేదార్లు, తదితర బీడీ బీడీ సెంటర్ల టేకేదార్లు పాల్గొన్నారు, అనంతరం తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్, కామారెడ్డి జిల్లా నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది,జిల్లా అధ్యక్షులు, కే,శేఖర్, దేశాయి బీడీ టేకేదార్, ( పరిదిపేట సెంటర్ పాల్వంచ),జిల్లా ప్రధాన కార్యదర్శి, యస్, రామచంద్రం, దేశాయి బీడీ టేకేదార్,(దోమకొండ, సెంటర్, యడావారం)జిల్లా కోషదికారి, నర్సిములు, శివాజీ బీడీటేకేదార్, కచపూర్ సెంటర్, మందపూర్) జిల్లా ఉపాధ్యక్షులు, నరహరి, ఎమ్మెస్లాంగర్ బీడీ టేకేదార్, (పాల్వంచ సెంటర్, అంబర్ పేట)మనోహర్, దేశాయి బీడీ టేకేదార్, (దోమకొండ, సెంటర్, దోమకొండ)జిల్లా సహయ కార్యదర్శి లు,శ్రీ నివాస్,దేశాయి, బీడీ టేకేదార్(పరిధి పేట సెంటర్, పరిధి పేట) శంకర్,టేలిపోన్ బీడీ టేకేదార్ (దోమకొండ సెంటర్, మందపూర్)శ్రీ నివాస్, విఎస్,ఠాకూర్ బీడీ టేకేదార్, (మాచారెడ్డి సెంటర్, చిన్న లచ్చపేట్) యం, భాస్కర్, శివాజీ బీడీ టేకేదార్, (కామారెడ్డి సెంటర్, రాజంపేట) కావేరీ సంతు,తోకలేని బీడీ కంపెనీ (కామారెడ్డి సెంటర్ సదాశివనగర్) కార్యవర్గ సభ్యులుగా బాల్ రాజు,సిద్దిరాములు, నరేంద్రర్,టీ,శ్రీ నివాస్,దేవరాజు, పెద్ద నర్సిములు, అందే భూషణం, శివాజీ, బాల్ రాజు, కాంత్రి తదితరాలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, అనంతరం పాల్వంచ గ్రామ సర్పంచ్, టేకేదార్ యూనియన్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, కచని శేఖర్ కి ,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాగారపు యెల్లయ్య కి ,శాల్వాతో సన్మానం చేశారు.

# రైతుల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం జిల్లా కలెక్టర్ సత్య శారదలి






పరకాల/గీసుకొండ/ మే 04 తెలంగాణ పత్రిక

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గీసుగొండ మండలం కోనాయిమాకుల గ్రామంలోని రైతు వేదికలో 'రైతు వారోత్సవం' కార్యక్రమం ఘనంగా నిర్వహి ంచబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని రైతు వారోత్సవాలను మే 4 నుంచి 9 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతుల అభివృద్ధియే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పద్ధతులను రైతులు అందిపుచ్చుకోవాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించాలని కలెక్టర్ సూచించారు. రైతు వేదికలు రైతులకు నిరంతర సమాచార మార్పిడి కేంద్రాలుగా ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షా పత్రం ఆధారంగానే ఎరువుల యాజమాన్యం చేపట్టాలని సూచించారు. అనంతరం ప్రధాన శాస్త్రవేత్త ఎ. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు యూరియాను సిఫారసు మేరకు మాత్రమే వాడాలని పచ్చిరొట్ట ఎరువుల వినియోగాన్ని పెంచి భూమిని సంరక్షించుకోవాలని కోరారు. శాస్త్రవేత్త బి. మాధవి వరి రకాల ఎంపిక, సాగు నీటి పొదుపు పద్ధతులు పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ మాట్లాడుతూ, రసాయనిక ఎరువులు పురుగు మందులను విచక్షణారహితంగా వాడకుండా సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని విజ్ఞప్తి చేశారు. రైతు వారోత్సవ ఈ కార్యక్రమంలో డి సి ఓ నీరజ, హార్టికల్చర్ శ్రీనివాసరావు, గీసుకొండ తాసిల్దార్ రియాజుద్దీన్, జిల్లా పశు వైద్య పశు సంవర్ధక అధికారి డాక్టర్ ఎం. బాలకృష్ణ, జిల్లా మత్స్యశాఖ అధికారి పి. శ్రీపతి, ఇరిగేషన్ ఈ. ఈ. ప్రశాంతి, సంబంధిత శాఖ అధికారులు మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, విఏ ఎస్ శ్రీనివాస్, కోనాయిమాకుల సర్పంచ్ వి. రాజు, గంగాదేవిపల్లి సర్పంచ్ కుసం స్వరూప, బి.ఎస్.సి అగ్రికల్చర్ విద్యార్థులు తన్మయి, షేక్ తస్లీమా అధిక సంఖ్యలో అభ్యుదయ రైతులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి

–రాష్ట పౌరసర ఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే04, తెలంగాణ పత్రిక





రైతులకు ఎలాంటి ఇబ్బందులు యాసంగి వరి ధాన్యము కొనుగోలు చేయాలని రాష్ట పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట సచివాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టిఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తితో కలిసి రాష్ట పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించగా.. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్టంలో అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పలిన్ కవర్లు, అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు తెలియ జేయలన్నారు. కొనుగోలు కేంద్రాలలో తాగు నీరు, షామియానా, ఓఆర్ఎస్, ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తేమ శాతం చూసే యంత్రాలు ఆటో మేటిక్ ప్యాడి క్లెనర్ లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు పంపించాలని ఆదేశించారు. ఎక్కడా జాప్యం చేయకూడని స్పష్టం చేశారు. హమాలీలు, వాహనాల కొరత రాకుండా సర్దుబాటు చేసుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలను గ్రామ స్థాయి, మండల స్థాయి అధికారులు నిత్యం పరిశీలించాలని ఆదేశించారు. ఈ నెల ఆఖరు వరకు 80 శాతం ధాన్యము కొనుగోలు పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి గీత, జిల్లా సహకార శాఖ అధికారి రామక్రిష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143